సాక్షి 24|7
శ్రీకాకుళం
మంగళవారం 29-8-2017



సోమవారం సాయంత్రం తోటపల్లి ప్రాజెక్టు నుంచి నాగావళి నదిలోకి ప్రవహిస్తున్న నీరు

'నాగావళి'కి వరద పోటు!




తోటపల్లి' ప్రాజెక్టు వద్ద పెరిగిన నీటి మట్టం

- ముందుజాగ్రత్తగా నదిలోకి నీటిని విడిచిపెడుతున్న అధికారులు
- నదీతీర ప్రాంతాల్లో నిలిచిపోయిన పడవ ప్రయాణం
- జిల్లా వ్యాప్తంగా వర్షాలు
- పంట పొలాల్లోకి చేరిన నీరు
- ఆందోళన వద్దు: అధికారయంత్రాంగం

వరద భయం
- వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో

- వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో

జిల్లాలో ఆదివారం రాత్రి మొదలుకొని మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. చాలా మండలాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంట పొలాల్లోకి కూడా నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఒడిశాలో వానలు కురుస్తుండడంతో నాగావళి నదిలోకి వరద వచ్చి చేరుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. తోటపల్లి జలాశయంలోకి భారీగా నీరు వచ్చి చేరుతుండడంతో ముందుజాగ్రత్తగా నాగావళి నదిలోకి నీటిని విడిచిపెడుతున్నారు.



వీరఘట్టం: నెల రోజుల క్రితం నాగావళి ఉగ్ర రూపం చూసిన అధికారులు ఇప్పుడు తోటపల్లి ప్రాజెక్టు వద్ద అప్రమత్తమయ్యారు. ఆదివారం రాత్రి నుంచి ప్రతీ గంటకు ప్రాజెక్టు వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్నారు. ఏ మాత్రం నీటి మట్టం పెరిగినా ఉపేక్షించకుండా నదిలోకి నీటిని విడిచిపెడుతున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు వద్ద 104.70 మీటర్ల ఎత్తున, 2.35 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఒడిశా రాష్ట్రం రాయగడ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండడంతో సోమవారం ఉదయం నుంచి తోటపల్లి ప్రాజెక్టు వద్ద నీటి ప్రవాహం పెరిగింది. దీంతో అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు వచ్చిన నీటిని వచ్చినట్లుగా

- మిగతా 2లో

హతవిధీ!

- భర్త కళ్లెదుటే భార్య దుర్మరణం
- పాలకొండ మండలంలో ప్రమాదం
- బూర్జ మండలం డొంకలపర్త గ్రామంలో విషాదం



చందక కళావతి(ఫైల్‌ఫొటో)

రోజూ తన ఆరోగ్యం గురించి ఆందోళన చెందే భార్య ఇక లేదని తెలిసి ఆ భర్త కంటిలో కన్నీరు ఆగడం లేదు. ఇన్నాళ్లుగా కళ్లెదుట నిండుగా తిరిగిన అమ్మ ఇక రాదని తెలిసి ఆ కొడుకు గుండెలో బాధ దాగడం లేదు. కళ్ల ముందర తిరిగిన మనిషి కళ్లెదుటే కన్ను మూయడం వారు తట్టుకోలేకపోతున్నారు. పాలకొండ సమీపంలోని సీఎస్‌పీ రోడ్డుపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ తల్లి మృతి చెందింది. తండ్రి, కుమారుల ఎదుటే ప్రమాదం జరగడంతో వారి రోదన ఆపడం ఎవరి తరం కావడం లేదు. ఈ ఘటనతో బూర్జ మండలం డొంకలపర్త గ్రామంలో విషాదం నెలకొంది.

బూర్జ: మండలంలోని డొంకలపర్త గ్రామానికి చెందిన చందక కళావతి(50) సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం మృతురాలి భర్త సత్యం అనారోగ్యం బారిన పడటంతో మెరుగైన వైద్యం అందించేందుకు విశాఖపట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సోమవారం వారు బయల్దేరారు. చిన్న కుమారుడు సింహాచలం ద్విచక్ర వాహనంపై తన తల్లి కళావతి, తండ్రి సత్యంను తీసుకొని పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వెళ్తున్నారు. ఇంతలో పాలకొండ నుంచి ఎదురుగా వస్తున్న ఆటో వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో కళావతి తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే

- మిగతా 2లో

వినాయక నిమజ్జనంలో అపశృతి

- వంశ'ధార'లో కొట్టుకుపోయి యువకుడి దుర్మరణం
- చిరుద్యోగి ఇంట అంతులేని విషాదం
- వీధినపడిన కుటుంబం

రెండేళ్ల కిందట తండ్రి మృతి చెందాడు. అతని ఉద్యోగాన్ని కారుణ్య నియామకం కింద కుమారుడికిచ్చారు. తల్లి, భార్య, ఇద్దరు పిల్లలతో హాయిగా జీవనం గడిచిపోతుందనగా... వినాయక నిమజ్జనం కోసం వెళ్లిన అతన్ని కాలువ రూపంలో మృత్యువు కబళించింది. కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా చేసింది. అంతులేని విషాదాన్ని మిగిల్చింది.





రోదిస్తున్న కుటుంబ సభ్యులు (ఇన్‌సెట్లో) వెంకటేష్ (ఫైల్ ఫొటో)

హిరమండలం: హిరమండలం మేజర్ పంచాయతీ సుబలాయి గ్రామంలో స్థానిక యువకులు వినాయక చవితి సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం వంశధార ఎడమ కాలువలో విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి నిర్ణయించుకున్నారు. అప్పటికే కాలువలో 1200 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. స్థానిక మహిళలు, చిన్నారులు కాలువపైనే ఉండిపోయారు. విగ్రహాన్ని పట్టుకొని కాలువలోకి దిగిన స్థానిక యువకులు సోమేష్, పాపారావులు నిమజ్జనం చేసి బయటకు వచ్చేశారు. అయితే వారినే అనుసరిస్తూ కాలువ గట్టుపై ఉన్న పాలిన వెంకటేష్(28) మాత్రం కనిపించలేదు. అప్పటివరకూ తమతో ఉన్న వ్యక్తి కనిపించకపోవడంతో వారంతా ఆందోళనకు గురయ్యారు. గట్టు వద్ద నాచు పేరుకుపోయి

- మిగతా 2లో

తోడుగా వెళ్లి తిరిగిరాని లోకాలకు
- రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి
- పెళ్లైన మూడు నెలలకే మృత్యువాత

3లో

తెలుగే వెలుగు
నేడు తెలుగు భాషా దినోత్సవం

8,9లో

సానుభూతితో గెలిచారు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర హై పవర్ కమిటీ సభ్యుడు తమ్మినేని

11లో

వినాయక నిమజ్జనంలో అపశృతి



వెంకటేష్ మృతదేహం

▶మొదటిపేజీ తరువాయి

ఉండడంతో ప్రమాదవశాత్తూ కాలుజారి పడి కొట్టుకుపోయి ఉంటాడన్న అనుమానంతో వెతుకులాట ప్రారంభించారు. కానీ అప్పటికే చీకటిపడడం, భారీ వర్షం కురుస్తుండడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. అర్ధరాత్రి వరకూ వెతికినా వెంకటేష్ ఆచూకీ కానరాలేదు. దీంతో చేసేదేమీ లేక ఇంటికి వెనుదిరిగారు. సోమవారం ఉదయం స్థానిక ఎస్‌ఐ వెంకటేశ్వరరావు జాలార్లను రప్పించి గాలింపు చర్యలు ప్రారంభించారు. విషయం దావానంలా తెలియడంతో వెంకటేష్ మిత్రులు కాలువ వద్దకు చేరుకొని ఆచూకీ కోసం ప్రయత్నించారు. ఈ క్రమంలోనే కాలువ సమీపంలో భగీరథపురం వద్ద వెంకటనేష్ మృతదేహం స్థానికులకు కనిపించడంతో వారు పోలీసులకు సమాచారమందించారు. మృతదేహాన్ని కాలువ నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



రోదిస్తున్న వెంకటేష్ భార్య విజయలక్ష్మి

పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబం

మృతుడికి భార్య విజయలక్ష్మి, మూడేళ్ల కుమారుడు వరుణ్‌తేజ్, ఏడాదిన్నర వయసు ఉన్న జ్యోష్నతో పాటు వృద్ధురాలైన తల్లి ఉన్నారు. మృతుడు తండ్రి రాజారావు రెండేళ్ల కిందట అనారోగ్యంతో చనిపోయారు. ఆయన వంశధార కట్టడాల విభాగంలో చిరుద్యోగి కావడంతో కారుణ్య నియామకం కింద వెంకటేష్‌కి ఉద్యోగం దక్కింది. ఇద్దరు పిల్లలు, భార్య, తల్లితో కలిసి జీవితం హాయిగా గడుస్తుందన్న తరుణంలో ఈ విషాదం చోటుచేసుకుంది.ఇక తమకు దిక్కెవరంటూ భార్య , ఇద్దరు పిల్లలు రోదిస్తున్న తీరు స్థానికులను కలిచివేసింది. బాధిత కుటుంబాన్ని వంశధార ఈఈ సీతారాంనాయుడు, ఎన్జీవో సంఘం అధ్యక్షుడు గోవిందరావు పట్నాయక్, తోటి సిబ్బంది పరామర్శించారు.

తీవ్ర విషాదంలో సుబలాయి

వెంకటేష్ మృతితో సుబలాయి గ్రామంలో విషాదం అలముకుంది. వెంకటేష్ గల్లంతయ్యాడన్న విషయాన్ని తెలిసిన నాటి నుంచి గ్రామస్థులంతా కాలువ వద్దకు చేరుకున్నారు. ఆయన ఆచూకీ కోసం ప్రయత్నించారు. భోజనాలు సైతం మానుకున్నారు. వినాయక ఉత్సవాల్లో అపశృతి చేసుకోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. వెంకటేష్ స్థానికంగా సుపరిచితుడు. అందరితో కలివిడిగా ఉండేవాడు. తోటి యువకులతో కలిసి వినాయక చవితిని ఘనంగా జరుపుకున్నాడు. ఇంతలోనే విషాదం చోటుచేసుకుంది. భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

హతవిధీ!

▶మొదటిపేజీ తరువాయి

ఆమెను 108 వాహనంలో పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి శ్రీకాకుళం రిమ్స్‌కు రిఫర్ చేశారు. శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి ప్రైవేటు అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆమె మరణించారు. దీంతో మృతదేహాన్ని పాలకొండ ఏరియా ఆస్పత్రికే మళ్లీ తరలించారు. డాక్టర్లు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. పాలకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డొంకలపర్తలో విషాద ఛాయలు

పాలకొండ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో డొంకలపర్త గ్రామానికి చెందిన చందక కళావతి అకాల మరణం చెందటంతో ఆ గ్రామం విషాద ఛాయలు అలుముకున్నాయి. నిరుపేద కుటుంబానికి చెందిన వారు కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఆమెకు భర్త సత్యం, కుమారులు తవిటినాయుడు, సింహాచలం ఉన్నారు. తండ్రి అనారోగ్యం బారిన పడటం, తల్లి మరణించటంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. పెద్ద కుమారుడు వికలాంగుడు కావటంతో వివాహం జరగలేదు. వీరిపైనే ఆధారపడేవాడు. తల్లి మృతితో వీరి పరిస్థితి అగమ్యగోచరమవుతోంది.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు

కన్నెర్ర



ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యుత్ ఒప్పంద ఉద్యోగులు

సీతమ్మధార(విశాఖ ఉత్తర):

- క్రమబద్ధీకరణ హామీ నెరవేర్చకపోవడంపై ఆగ్రహం
- ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా
- ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తిన ఆందోళన

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు కన్నెర్ర చేశారు. ఎన్నికల హామీని నెరవేర్చకపోవడంపై మండిపడ్డారు. తమకు ఇచ్చిన వాగ్దానం మేరకు తక్షణమే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ మేరకు సోమవారం మద్దిలపాలెం కళాభారతిలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సభకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి సుమారు 1200 మంది కార్మికులు తరలివచ్చారు. సభ అనంతరం వీరంతా ర్యాలీగా తరలివెళ్లి సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ ప్రధాన కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర చైర్మన్ పి.కాశీమధుబాబు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు నిత్యం శ్రమించి సంస్థ అభివృద్ధికి దోహదపడుతుంటే యాజమాన్యం మాత్రం వారిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు హామీని గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలో కాంట్రాక్టు కార్మికుల్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించిందని చెప్పారు. సంస్థలో 25 వేల మంది కార్మికులు పనిచేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏపీ విద్యుత్ శాక రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడో పార్టీ ఒప్పందం వ్యవస్థను రద్దు చేసి సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరంతరం రాష్ట్రంలోని ఇళ్లలో కరెంట్ వెలుగులు నింపుతున్న కాంట్రాక్టు కార్మికుల ఇళ్లలో చీకట్లు అలముకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సంస్థ అధికారులు శేషుకుమార్, చంద్రశేఖర్ కార్మికులతో చర్చించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో బీసీ సంఘం అధ్యక్షుడు జె.కృష్ణమూర్తి, వివిధ పర్మినెంట్ ట్రేడ్ యూనియన్ నాయకులు, అసోసియేషన్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి

రాష్ట్ర వ్యాప్తంగా జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలో పని చేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. ధర్నాకు ముందుగా కళాభారతిలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. మూడేళ్లుగా తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కరువైందన్నారు. క్రమం తప్పకుండా జీతాలు ఇవ్వడంలేదని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలు కల్పించడంలేదని ఆరోపించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పడాల రమణ మాట్లాడుతూ విధి నిర్వహణలో చనిపోయిన ఒప్పంద కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షలు నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చినా నేటికీ ఉత్తర్వులు జారీ కాలేదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

'నాగావళి'కి వరద పోటు!

▶మొదటిపేజీ తరువాయి

నదిలోకి విడిచిపెడుతున్నారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఇన్‌ఫ్లో 10,420 క్యూసెక్కులు ఉండగా నదిలోకి ఎనిమిది గేట్లు ద్వారా 13 వేల క్యూసెక్కుల నీటిని విడిచిపెట్టారు. మధ్యాహ్నం 12 గంటల వరకు స్థిరంగా ఉన్న నీటి ప్రవాహం 15,500 క్యూసెక్కులకు పెరగడంతో ఆ సమయంలో నదిలోకి 39,833 క్యూసెక్కులు విడిచిపెట్టారు. మరలా సాయంత్రం 5 గంటలకు నీటి ప్రవాహం 15,500 క్యూసెక్కులతో స్థిరంగా ఉండడంతో నదిలోకి 18,955 క్యూసెక్కులలు విడిచిపెట్టారు. సాయంత్రం ఆరు గంటలకు ఇన్‌ఫ్లో 10,500 క్యూసెక్కులు ఉండగా ఔట్‌ఫ్లో 10,600 క్యూసెక్కులు ఉందని ప్రాజెక్టు డీఈఈ ఎస్.పాండు తెలిపారు. క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాలు కురుస్తున్నందున సోమవారం రాత్రికి నాగావళికి వరద వచ్చే అవకాశం ఉన్నట్లు తెలియడంతో ప్రాజెక్టు వద్ద కనీస నీటి మట్టం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. నదీతీర ప్రాంత ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు.

నదీతీర ప్రాంతాల్లో నిలిచిపోయిన పడవ ప్రయాణం

తోటపల్లి ప్రాజెక్టు వద్ద నీటి ప్రవాహం తగ్గినప్పటికీ నదీతీర ప్రాంతాల వద్ద నాగావళి ఉరకలు వేస్తూ పరవళ్లు తొక్కుతోంది. దీంతో వీరఘట్టం-వంగర మండలాల అనుసంధాన నదీతీర ప్రాంతాలైన కడకెల్ల-కోదులగుమ్మడ, కిమ్మి-రుషింగి, పాలమెట్ట-శివ్వాం వద్ద సోమవారం నాటు పడవ ప్రయాణాలు నిలిచిపోయాయి. దీంతో రెండు మండలాలకు రాకపోకలు ఆగిపోయాయి. విషయం తెలియడంతో తహసీల్దార్ ఎం.వి.రమణ, ఆర్‌ఐ రమేష్‌లు కడకెల్ల, కిమ్మి వద్ద నాగావళి ప్రవాహాన్ని సోమవారం పరిశీలించారు. నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున పడవ ప్రయాణాలు చేయద్దని తహసీల్దార్ ఎం.వి.రమణ ప్రజలకు సూచించారు. దీంతో నది ఒడ్డునే పడవలను లంగరు వేశారు.



కడకెల్ల వద్ద నాగావళిలో నీటి ఉధృతిని పరిశీలిస్తున్న తహసీల్దార్ రమణ

నిలిచిపోయిన కిమ్మి-రుషింగి వంతెన పనులు

నాగావళి నదిలో కిమ్మి-రుషింగి గ్రామల మధ్యలో జరుగుతున్న వంతెన పనులు సోమవారం నిలిచిపోయాయి. కిమ్మివైపు పనులు పూర్తయినప్పటికీ ప్రస్తుతం రుషింగి వైపు జరుగుతున్న పనులకు మెటీరియల్ కిమ్మి వైపు నుంచి వెళ్లాల్సింది. నదిలో నీటి ప్రవాహం పెరగడంతో మెటీరియల్ పంపించడం కుదరక పోవడంతో పనులు నిలిచిపోయాయి.



శ్రీకాకుళం పట్టణంలోని పాత వంతెన వద్ద సోమవారం సాయంత్రం ఉద్ధృతంగా ప్రవహిస్తున్న నాగావళి

ఓవరాల్ చాంపియన్ తూర్పుగోదావరి క్లస్టర్

శృంగవరపుకోట రూరల్: హ్యాండ్‌బాల్ పోటీల్లో తూర్పుగోదావరి క్లస్టర్ జట్లు అన్ని విభాగాల్లో విన్నర్స్‌గా నిలిచి ఓవరాల్ చాంపియన్స్‌గా నిలిచింది. ఎస్.కోట మండలం, కిల్తంపాలెం జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజులపాటు హోరాహోరీగా జరిగిన రీజనల్ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు సోమవారం సాయంత్రంతో ముగిశాయి. కర్నాటక, కేరళ, పాండిచ్చేరి, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎనిమిది క్లస్టర్ల నుంచి వచ్చిన వివిధ విభాగాలకు చెందిన బాలబాలికల జట్లు హ్యాండ్‌బాల్ మీట్-2017లో తలపడ్డాయి. ఈ జట్లలో అన్ని విభాగాల్లోనూ కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో చదువుతున్న బాలబాలికలు అధిక సంఖ్యలో ఉండటం విశేషం. విజేతలకు నవోదయ విద్యాలయాల హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ కమిషనర్ ఎ.యుగంధర్‌రెడ్డి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. త్వరలో బీహార్ రాష్ట్రంలోని వైశాలిలో జరుగబోయే జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తా చూపాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ కమిషనర్ ఎ.యుగంధర్‌రెడ్డిని పలు క్లస్టర్ల సిబ్బంది, శ్రీకాకుళం, విజయనగరం జేఎన్‌వీ ప్రిన్సిపాళ్లు ఘనంగా సన్మానించారు. మూడు రోజుల పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, ఉత్తమ క్రీడాకారులకు ఇచ్చే బహుమతుల వ్యయాన్ని కిల్తంపాలెం జేఎన్‌వీ పూర్వ విద్యార్థులు యు.భానుప్రకాష్ సమకూర్చారు.

తోడుగా వెళ్లి తిరిగిరాని లోకాలకు

- రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి
- పెళ్లైన మూడు నెలలకే మృత్యువాత
- మరో ఇద్దరికి తీవ్రగాయాలు
- ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన బొలెరో

అతి వేగం ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. మరో ఇద్దరిని గాయాలపాలు చేసింది. చావుకు సంబంధించి పెద్ద కర్మ నిమిత్తం బంధువులకు ఆహ్వాన కార్డులు ఇచ్చేందుకు వెళ్లవస్తున్న ఆ యువకులను లగేజీ వ్యాన్ రూపంలో మృత్యువు కబలించింది. ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. స్నేహితులతో తోడుగా వెళ్లిన నవ వరుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. రాజాం మండలం పొగిరి లెప్రసీ ఆస్పత్రి సమీపంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.



ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం (ఇన్‌సెట్లో) కార్తీక్ (ఫైల్)



గాయాలపాలైన నవీన్ , అశోక్

రాజాం: పాతపట్నంకు చెందిన చింతల నవీన్, చింతల అశోక్ గత కొన్ని సంవత్సరాలుగా సీతంపేటలో స్థిరపడ్డారు. వీరి తండ్రులు సీతంపేట ఐటీడీఏలో చిరుద్యోగాలు చేస్తుండడంతో వీరు ఇక్కడే ఉంటున్నారు. వీరిలో నవీన్ తండ్రి గణేష్ ఇటీవల ఐదు రోజుల క్రితం సీతంపేటలో అనారోగ్యంతో మృతిచెందాడు. ఈయన పెద్ద కర్మకు సంబంధించి బంధువులకు ఆహ్వాన కార్డులు పంపిణీ చేసే నిమిత్తం నవీన్, అశోక్‌తో పాటు సీతంపేట మండలం పాతపనుకువలస గ్రామానికి చెందిన ఆరిక కార్తీక్ కలిసి పొందూరు, ఎచ్చెర్ల మండలాలకు సోమవారం ఉదయం వెళ్లారు. మధ్యాహ్నం తిరుగు ప్రయాణంలో పొగిరి సమీపంలో లెప్రసీ ఆస్పత్రి వద్ద ఎదురుగా వచ్చిన బొలెరో లగేజీ వ్యాన్ వీరిని ఢీకొట్టింది. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని బొలెరో ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న ఆరిక కార్తీక్(24) అక్కడికక్కడే మృతిచెందాడు. ఈయన తలబాగానికి తీవ్ర గాయాలు కావడంతో పాటు మెడదు మొత్తం నుజ్జునుజ్జుగా మారింది. ఆ ప్రాంతంలో మొత్తం మాంసం ముద్దలు ఎక్కడికక్కడేపడి ఉన్నాయి. కార్తీక్ వెనుక కూర్చున్న నవీన్, అశోక్‌లు గాయాలపాలయ్యారు. వీరిని స్థానికులు 108 వాహనం ద్వారా రాజాం సామాజిక ఆస్పత్రికి తరలించగా అక్కడ వీరు చికిత్స పొందుతున్నారు. కాగా బొలెరో వాహనంలో ఉన్న వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

వేగమే కారణమా...

ప్రమాద ఘటన వద్ద ద్విచక్రవాహనం ముక్కముక్కలుగా పడివుంది. మరో వైపు వీరిని ఢీకొన్న బొలెరో లగేజీ వాహనం ముందు భాగం కూడా బాగా పాడైంది. ముందు లైట్లు పూర్తిగా ఊడిపోయాయి. ఈ పరిస్థితి ఆధారంగా బొలెరో వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టినట్టు స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

వివాహం జరిగిన మూడు నెలలకే...

ఈ ప్రమాదంలో మృతిచెందిన సీతంపేట మండలం పాతపనుకువలస గ్రామానికి చెందిన కార్తీక్‌కు మూడు నెలల క్రితమే వివాహం జరిగినట్టు స్థానికులు తెలిపారు. తమతో పాటు స్నేహంగా ఉంటున్న కార్తీక్‌ను కార్డులు పంపిణీకి తోడుగా తీసుకొచ్చామని, ఇంతలోనే ఈ ఘటన చోటుచేసుకుందని గాయాలపాలైన నవీన్, అశోక్ వాపోయారు. కార్తీక్ తండ్రి చంద్రరావు సీతంపేట ఐటీడీఏలో డీడీ కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నట్టు తెలిపారు. మరో వైపు గాయపడిన వారిలో నవీన్‌కు ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగం రాగా, ఉన్నత చదువులు నిమిత్తం ఉద్యోగం మానేసి ఇటీవలే ఇంటికి వచ్చినట్టు తెలిసింది. ఇదే సమయంలో ఈయన తండ్రి మృతిచెందగా, ఆ ఇంట్లో విషాదం ఉండగా మరో విషాదం ప్రమాదం రూపంలో ఏర్పడింది. అశోక్ పాతపట్నం పంచాయతీ కార్యాలయంలో స్వీపర్ ఉద్యోగం చేస్తున్నాడు.

2 గంటలు పాటు రోడ్డుపైనే...

కాకినాడ ఎన్నికలకు పోలీసులు బందోబస్తు నిమిత్తం వెళ్లడం, హిరమండలంలో బందోబస్తులో ఉండడంతో స్థానికంగా లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చిపడుతుంది. సోమవారం ప్రమాదం జరిగిన రెండు గంటల తర్వాత పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటివరకు కార్తీక్ మృతదేహం భయానకవాతావరణంలో రోడ్డుపై పడివుంది. ఇది ప్రయాణికులకు, వాహనచోదకులకు కనిపించింది. ఈ సంఘటనకు సంబంధించి రాజాం పోలీసులు బాధితులు వద్ద వివరాలు సేకరించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాతపనుకువలసలో విషాదం

సీతంపేట: పాతపనుకువలసకు చెందిన ఆరిక కార్తీక్ పొగిరి సమీపంలో లెప్రసీ ఆస్పత్రి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు బోరున విలపిస్తున్నారు. తల్లిదండ్రుల రోదన మిన్నంటింది. గ్రామస్తులు కంటతడిపెట్టారు. మృతుడి తండ్రి చంద్రరావు స్థానిక గిరిజన సంక్షేమ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్నారు. మృతుడికి మూడు నెలల కిందట సీతంపేటకు చెందిన ఆశతో వివాహమైంది. మృతుని భార్య పాలకొండ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆఫీస్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. కొద్ది సంవత్సరాల క్రితం తండ్రి మృతి చెందడంతో ఆశకు కారుణ్య నియామకంలో భాగంగా ఉద్యోగం వచ్చింది. తండ్రి లేని ఆమెకు పెళ్లి చేసుకున్న కొద్ది రోజులకే భర్త కూడా దూరం కావడంతో గుండెలవిసేలా రోదిస్తుంది.

రోడ్డు ప్రమాదంలో మరో వ్యక్తి దుర్మరణం

నరసన్నపేట: మండలంలోని జమ్ము వద్ద అంతర్ రాష్ట్ర రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య రెండుకు చేరింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తాన్ని అసిరివాడు(72) సోమవారం మృతి చెందాడు. ఈ విషయాన్ని నరసన్నపేట ఏఎస్‌ఐ రమేష్‌బాబు తెలిపారు. ఈ ప్రమాదంలో సంఘటనా స్థలం వద్దే గణేష్ అనే వ్యక్తి మృతి చెందిన విషయం విదితమే. ద్విచక్రవాహనంపై ముగ్గురు వెళుతున్నప్పుడు ఈ ప్రమాదం జరిగింది. కాగా ప్రమాదానికి కారణమైన వాహనం ఆచూకీ లభించ లేదు. దీనికోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

ఆచూకీ తెలపండి

రాజాం సిటీ: పోలీసులపై తిరగబడిన ముగ్గురు వ్యక్తుల ఆచూకీ తెలపాలని సీఐ శంకరరావు కోరారు. ఈ ముగ్గురిపై అప్పటి ఎస్సై ఈశ్వరరావు కేసు నమోదుచేశారని సీఐ సోమవారం విలేకరులకు తెలిపారు. రాజాం నగరపంచాయతీ పరిధిలోని కొండంపేట రోడ్డులో 2007లో కుప్పిలి గౌరి, శీరాపు చిన్నమ్ముడు, కలివరపు అన్నపూర్ణ పోలీసులపై తిరగబడ్డారని పేర్కొన్నారు. వీరిపై కేసు నమోదుచేసినప్పటి నుంచి పరారీలో ఉన్నారని అన్నారు. వారిపై కోర్టు అరెస్టు వారెంటు జారీచేసిందని, సంబంధిత వ్యక్తులు ఎవరికైనా తెలిస్తే రాజాం పోలీసుస్టేషన్‌కు తెలియజేయాలని సీఐ కోరారు.

టెక్కలిపాడులో విషాదం

- వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి
- రోడ్డు ప్రమాదంలో ఒకరు, భవనం పైనుంచి జారిపడి మరొకరు



పాపారావు(ఫైల్)

జలుమూరు: టెక్కలిపాడు పంచాయతీ పరిధి గొల్లపేటకు చెందిన ఇద్దరు వేర్వేరు ప్రమాదాల్లో మృతి చెందారు. విజయవాడలో ఒకరు, నరసన్నపేట మండలం జమ్ము వద్ద మరొకరు ప్రాణాలు కోల్పోయారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి. గ్రామానికి చెందిన తాన్ని పాపారావు (27) విజయవాడలో భవనంపై నుంచి జారిపడి ఆదివారం మృతి చెందాడు. వలస కూలీగా గత కొద్ది సంవత్సరాలు నుంచి విజయవాడలో పాపారావు పని చేస్తుండేవాడు. ఆయనకు భార్య కమలతో పాటు పిల్లలు ముకుందరావు, మౌనిక ఉన్నారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన తాన్ని అసిరప్పడు(72) నరసన్నపేట మండలం జమ్ము వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఒకే గ్రామంలో ఇద్దరు వ్యక్తులు, సమీప బంధువులు ఒకేసారి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వారి కుటుంబసభ్యులు బోరున విలపిస్తున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్ర గాయాలు

- ఆటో బోల్తా పడి ఇద్దరు..
- విద్యుదాఘాతానికి గురై ఒకరు గాయాలపాలు



అపస్మారక స్థితికి చేరిన కెద్దు ప్రధానో



ప్రమాదానికి కారణమైన ఆటో

కంచిలి:మండలంలో వేర్వేరు చోట్ల జరిగిన ప్రమాదాల్లో ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఆటో బోల్తా ఘటనలో ఇద్దరు, విద్యుదాఘాతానికి గురై ఒకరు గాయపడ్డారు. వివరాలు ఇలావున్నాయి. సోంపేట నుంచి కంచిలి రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద నుంచి వస్తున్న ఆటో అతివేగంతో నడపటం వల్ల రాయిని ఎక్కి బోల్తా పడింది. ఇందులో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులు తీవ్రగాయాలపాలయ్యారు. సోంపేట నుంచి కంచిలి మీదుగా బూరగాం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బూరగాం గ్రామానికి చెందిన చల్లా శాంతారావుకు ఎడమ కాలు విరిగిపోయింది. అలాగే గొల్లకంచిలి గ్రామానికి చెందిన బొండ కృష్ణమూర్తి తలకు గాయమయింది. వీరిని అదే మార్గంలో వస్తున్న కంచిలి ఎస్ఐ సి.హెచ్.ప్రసాద్ తన జీపులో ఎక్కించి సోంపేట ప్రభుత్వాస్పత్రిలో ఒకర్ని, ప్రైవేటు ఆస్పత్రిలో మరొకర్ని చేర్పించారు. క్షతగాత్రుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొలం పనులు ముగించుకొని వస్తుండగా...

పొలం పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న రైతుకు వేలాడుతున్న విద్యుత్‌వైరు ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఈ ప్రమాదం మండలంలోని ముండల గ్రామంలో సోమవారం చోటు చేసుకొంది. గ్రామానికి చెందిన కెద్దు ప్రధానో(50) అనే రైతు పొలం పనులు ముగించుకొని వస్తుండగా మార్గమధ్యలో విద్యుత్ స్తంభం నుంచి కిందకు వేలాడుతున్న వైర్ తలకు తగిలింది. దీంతో రైతు షాక్‌కు గురై తలమీద కాలినగాయాలై అపస్మారక స్థితికి చేరాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే సోంపేట ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో బాధితుడిని చేర్పించారు. పరిస్థితి విషమించటంతో మెరుగైన చికిత్స కోసం బరంపురం ఎంకేసీజీకి తరలించారు. బాధితుడు, అతని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కంచిలి ఎస్ఐ సి.హెచ్.ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

టైం టేబుల్

శ్రీకాకుళంరోడ్ (ఆమదాలవలస) రైల్వే స్టేషన్‌లో రైళ్ల రాకపోకల వివరాలు

శ్రీకాకుళం రోడ్ నుంచి విశాఖ(అప్ లైన్) వైపు వెళ్లు రైళ్ల వివరాలు

ట్రెయిన్ నం.	ట్రెయిన్ పేరు	స్టేషన్	రాక	పోక
18447	హిరాఖాండ్	భువనేశ్వర్–కొరాపుట్	1.02	1.04
18645	ఈస్ట్‌కోస్ట్	హౌరా–హైదరాబాద్	1.20	1.22
78533	డిఎంయూ పాసింజర్	పలాస–విశాఖ	6.20	06.25
12863	యశ్వంతపూర్	హౌరా–యశ్వంత్‌పూర్	8.13	8.15
58525	పాసింజర్	పలాస–విశాఖ	10.25	10.30
18463	ప్రశాంతి	భువనేశ్వర్–బెంగళూరు	10.25	10.27
12839	మెయిల్	హౌరా–చెన్నై	11.35	11.37
18411	ఇంటర్ సీటీ	భువనేశ్వర్–విశాఖ	12.32	12.34
17015	విశాఖ ఎక్స్‌ప్రెస్	భువనేశ్వర్–సికింద్రాబాద్	13.38	13.40
67293	ఈఎంయూ పాసింజర్	పలాస–విశాఖ	14.00	14.05
58505	గుణుపూర్ పాసింజర్	గుణుపూర్–విశాఖ	18.15	18.20
12703	ఫలక్‌నుమా	హౌరా–సికింద్రాబాద్	19.00	19.02
17479	జనత	పూరి–తిరుపతి	19.40	19.45
11020	కోణార్క్	భువనేశ్వర్–ముంబాయి	20.10	20.12

శ్రీకాకుళం రోడ్ నుంచి పలాస(డౌన్‌లైన్) వైపు వెళ్లు రైళ్ల వివరాలు

18448	హిరాఖండ్	కోరాపుట్–భువనేశ్వర్	1.50	1.52
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్–హౌరా	1.55	1.57
12704	ఫలక్‌నుమా	సికింద్రాబాద్–హౌరా	5.45	5.47
17480	జనతా	తిరుపతి–పూరి	7.32	7.37
58506	గుణుపూర్	విశాఖ–గుణుపూర్	9.20	9.25
17016	విశాఖ	సికింద్రాబాద్–భువనేశ్వర్	9.42	9.45
67294	ఈఎంయూ పాసింజర్	విశాఖ–పలాస	10.30	10.35
58526	పాసింజర్	విశాఖ–పలాస	14.35	14.40
12840	మెయిల్	చెన్నై–హౌరా	15.18	15.20
18464	ప్రశాంతి	బెంగళూరు–భువనేశ్వర్	15.48	15.50
18412	ఇంటర్‌సీటీ	విశాఖ–భువనేశ్వర్	17.30	17.35
12864	యశ్వంత్‌పూర్	యర్నాకులం–హౌరా	18.05	18.07
78534	డీఎంయూపాసింజర్	విశాఖ–పలాస	21.15	21.20
11019	కోణార్క్	ముంబాయి–భువనేశ్వర్	23.13	23.15

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు


మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీసూర్య నారాయణస్వామికి మంగళవారం తెల్లవారు జామున 4 గంటలకు సుప్రభాత సేవ, అనంతరం ఉషః కాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యార్చనలు.
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్య ప్రసాదం పంపిణీ.
- 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సూర్యనమస్కారాల సేవ.
- 8:30 నుంచి 11 గంటల వరకు అష్టోత్తర, శతనామ పూజలు.
- స్వామివారి పంచాయతన దేవతలైన ఆంజనేయస్వామికి సింధూర సేవ, తోమాల సేవ, క్షీరాభిషేకం.
- నాగమిథునుడు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు.
- మధ్యాహ్నం 12 గంటలకు నిత్యాన్నదానం.
- 12:30 గంటలకు మహారాజభోగం.
- 2 నుంచి 3:30 గంటల వరకు స్వామివారి పవళింపుసేవ.
- సాయంత్రం 6 గంటలకు మంత్ర పుష్పం, మహాహారతి.
- రాత్రి 7:30 గంటలకు ఏకాంతసేవ.

శ్రీకూర్మం సమాచారం



- శ్రీకూర్మనాథాలయంలో మంగళవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం
- మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం
- రాత్రి 7 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం
- రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

శ్రీముఖలింగం సమాచారం



- శ్రీముఖలింగేశ్వరునికి మంగళవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం, ప్రత్యేక పూజలు
- 12:30 గంటలకు రాజావారి అన్నభోగం.
- ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం.
- 2 గంటల నుంచి సర్వదర్శనాలు
- సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం
- అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.
- రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

సింహాచలం సమాచారం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన
- ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం
- ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల)
- మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు
- మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం
- మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు
- రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన
- రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

గమనిక : రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	29,650–00
బంగారం(22సి. 10గ్రా.)	27,950–00
వెండి (కిలో)	41,500–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 362.00
విజయనగరం	రూ. 366.00
శ్రీకాకుళం	రూ. 366.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹ 93	₹141	₹ 161

శ్రీకాకుళం వాతావరణం

గరిష్టం	కనిష్టం
30.6°	25.5°

నేడు : ఉదయం అనుకూలంగా ఉంటుంది. మోస్తరు వర్షం పడుతుంది. గాలులు వీస్తాయి. సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 31 డి. కనిష్టం: 24డి.

రేపు : ఉదయం అనుకూలంగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం: 32డి. కనిష్టం: 25డి.

గురువారం: ఉదయం కొద్దిగా వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం : 33డి. కనిష్టం : 26డి.

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్



బందరువానిపేట తీరం వద్ద వేటకు వెళ్తున్న మత్స్యకారులు



సాయంలో జాప్యం

- రెండు విడతలుగా జీవన భృతి విడుదల చేస్తున్న ప్రభుత్వం
- నిషేధం ముగిసి రెండు నెలలైనా మత్స్యకారులకు అందని పరిహారం
- సాంకేతిక తప్పులతో మరింత జాప్యమవుతున్న వైనం

గార:

వేట నిషేధ సమయానికి మత్స్యకారులకు అందించాల్సిన జీవన భృతి విడుదలలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. ఈ జాప్యానికి తోడు బ్యాంకు ఖాతా నంబర్లలో పొరపాట్లు వంటి సాంకేతిక కారణాల వల్ల కూడా వందలాది మందికి సాయం డబ్బు అందడం లేదు. గత రెండు నెలలుగా వాతావరణంలో మార్పులతో వేటకు తరచూ సెలవులు వస్తున్నాయి. వెళ్లినా చేప సంపద దొరకట్లేదు. పరిహారం అందితే ఎలాగైనా నెట్టుకు వస్తామని మత్స్యకారులు భావిస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం అందుకు తగ్గట్టు స్పందించడం లేదు. ఈ ఏడాది ఏప్రిల్ 14 నుంచి జూన్ 14వ తేదీ వరకూ 61 రోజులు కొనసాగిన సముద్రంలో చేపల వేట నిషేధ సమయానికి సంబంధించి అధికారులు సర్వే నిర్వహించి 6,442 మంది మత్స్యకారుల్ని జీవన భృతి దారులుగా గుర్తించారు.

వారికి సంబంధించిన బ్యాంకు ఖా తా, ఐఎఫ్ఎస్ కోడ్, ఆధార్ నంబర్లు తీసుకున్నారు. ప్రభుత్వం ప్రకటించినట్టు ఒక్కొక్కరికి రూ. 4వేలు చొప్పున మత్స్యకారుల ఖాతాల్లోనే సొమ్ము జమ అవుతుందని చెప్పారు. వీటిలో తొలి విడతగా 2కోట్ల 2 లక్షల రూపాయలు 5042 మందికి విడుదలయ్యాయి. కానీ వారిలో 450 మంది వరకు ఖాతాల్లో డబ్బు జమ కాలేదు. దీనికి తోడు ఇంకా 1400 మందికి ఇంకా జీవన భృతి విడుదల కాలేదు. వీరికి ఇంకా రాజధాని నుంచి నిధులు విడుదల కావాల్సి ఉందని తెలుస్తోంది.

జీవన భృతి వేట నిషేధం ప్రారంభమయ్యే సమయానికే రా వాల్సి ఉండగా వేట నిషేధం ముగిసి రెండు నెలలు కావస్తున్నా వందలాది మందికి భృతి అందడం లేదు. 60 రోజుల పాటు అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్న మత్స్యకారులకు ఈ ఆలస్యం మరింత అవస్థలకు గురి చేస్తోంది.

సాంకేతిక తప్పులు

ఈ ఏడాది మత్స్యకారులు ఇచ్చిన బ్యాంకు ఖాతా నంబర్లలో తప్పులు ఉండడం, కొన్ని ఖాతాలు స్తంభించిపోయి ఉండడం, ఐఎఫ్ఎస్ కోడ్ పొరపాట్లు చోటు చేసుకోవడం వంటి కారణాలతో సొమ్ము పడటం లేదని మత్స్యశాఖాధికారులు చెబుతున్నారు. మూడు మాసాలు ఖాతా నడపకపోతే ఆ ఖాతా స్తంభించిపోవడం కూడా కారణంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఇలా ఉండిపోయిన వారందరికీ సంబంధించి సరైన ఖాతా నంబర్లను మరోసారి సేకరించే పనిలో పడ్డారు అధికారులు.

తాజాగా రెండో విడతలో రూ. 50 లక్షల77 వేలు విడుదల చేసేందుకు ఉత్తర్వులు వచ్చాయి. వాటిలో ఎన్ని తప్పులు ఉన్నాయో తెలీడం లేదని అధికారులంటున్నారు. ఏటా ఈ పరిస్థితి ఉత్పన్నమవుతున్నా పరిష్కారాలు మాత్రం వెతకడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ పరిస్థితిపై మత్స్యశాఖ డీడీ వీవీ కృష్ణమూర్తి వద్ద 'సాక్షి' ప్రస్తావించగా రెండో విడత 50.77 లక్షల రూపాయల విడుదల కోసం ట్రెజరీకి బిల్లు పంపించామని తెలిపారు. నాలుగు రోజుల్లో మిగిలిపోయిన మత్స్యకారులందరికీ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

హుద్‌హుద్ నష్ట పరిహారంపై ఆడిట్



రికార్డులను పరిశీలిస్తున్న ఆడిట్ బృందం

గార: మండలంలో 2014–15లో సంభవించిన హుద్‌హుద్ తుఫాన్‌తో నష్టపోయిన వారికి అందించిన పరిహారంపై సోమవారం ఆడిట్ జరిగింది. జిల్లా ఆడిట్ శాఖ నుంచి సీనియర్ ఆడిటర్ గురురాజు, వేణుగోపాలరావులు రెవెన్యూ గ్రామాల వారీగా తనిఖీ చేశారు. మండలానికి 12 వేల హెక్టార్లకు గానూ 9 కోట్ల 53 లక్షల రూపాయలతో పాటు 4వేల ఎకరాలకు సంబంధించిన ఉద్యానవన పంటలకు గానూ 34 లక్షల 71 వేల రూపాయలు రైతులకు నష్ట పరిహారంగా ఇచ్చారని తెలిపారు. రైతులు ఖాతాలు, సర్వే నంబర్లు తనిఖీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే విజయాలు



ఉపన్యాసకులకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

పాతశ్రీకాకుళం: క్రమశిక్షణతో కూడిన విద్యతోనే విజయాలు సాధ్యమవుతాయని వృక్షశాస్త్ర ఉపన్యాసకులు చంద్రమౌళి అన్నారు. గాయత్రీ కాలేజ్ ఆఫ్ సైన్సు అండ్ మేనేజ్‌మెంట్ కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్ విభాగాల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఆటోమేషన్ వల్ల నైపుణ్యాల పదునుకు అవకాశాలు పెరుగుతాయని, చక్కని భావ, ఉపాధి నైపుణ్యాలను అందిపుచ్చుకున్న వారికి అవకాశాలు అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సునీతారాణి, ఐక్యూ సమన్వయకర్త శ్రీనివాసబాబు, జగదీష్, ప్రకాశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మార్పీకే ఎరువులు విక్రయించాలి'

గార:

రసాయనిక ఎరువులను ఎమ్మార్పీకే రైతులకు విక్రయించాలని వ్యవసాయాధికారి పైలా నవీన్ స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేపట్టారు. ఈ పాస్ విధానం ద్వారా ఎరువుల విక్రయం, బిల్లు నమోదు వంటి విషయాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువులు అధిక దరలకు అమ్మితే లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందన్నారు.

దీనిపై రైతులు నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ పరిశీలనలో ఏఈవో జె. ఎరుకునాయుడు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలలో తాగునీరు ఏర్పాటు


పోర్టు కళింగపట్నం(గార):

మండలంలోని పోర్టు కళింగపట్నంలోని ప్రభుత్వ కోకా వారి జూనియర్ కళాశాలకు తాగునీటి కుళాయిలను స్థానిక పంచాయతీ సర్పంచ్ మైలపల్లి లక్ష్మీజనార్ధన్ ఏర్పాటు చేశారు. సోమవారం కళాశాలలో కుళాయిలను ఆమె ప్రారంభించారు. ఈ నెల 23వ తేదీన సాక్షి దినపత్రికలో 'నిధులున్నా నిర్లక్ష్యమే' అన్న శీర్షికన కళాశాలలో తాగునీటి సమస్యపై కథనం వెలువడింది. విద్యార్థులు క్యారేజీలు శుభ్రం చేసేందుకు కూడా వంశధార నదికి వెళ్లడాన్ని ఈ కథనం ప్రస్తావించింది. దీనిపై స్పందించిన స్థానిక సర్పంచ్ 5వేల లీటర్లు కెపాసిటీ గల ట్యాంకుతో పాటు పంచాయతీ తాగునీటి పైప్‌లైన్ నుంచి కుళాయిని ఏర్పాటు చేశారు. కళాశాలలో 24 గంటలు తాగునీరు ఏర్పాటు చేయడంపై సాక్షికి, సర్పంచ్‌కు కళాశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



కుళాయిలను పరిశీలిస్తున్న సర్పంచ్ లక్ష్మీజనార్ధన్

స్టేడియంలో వర్షపు నీరు



బాస్కెట్‌బాల్ కోర్టులో తిష్ఠ వేసిన వర్షపు నీరు

శ్రీకాకుళం న్యూకాలనీ: నగరంలోని కోడిరామ్మూర్తి స్టేడియంలో వర్షపు నీరు తిష్ఠ వేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణి కారణంగా కురుస్తున్న వర్షాలతో మైదానంలోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. దీంతో రన్నింగ్ ట్రాక్ అధ్వానంగా మారింది. అథ్లెటిక్స్‌తోపాటు హాకీ, ఫుట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్ క్రీడాకారుల శిక్షణకు పూర్తిగా విఘాతం ఏర్పడింది. తరచూ వర్షాల కారణంగా క్రీడాకారుల శిక్షణకు ఆటంకం కలుగుతుండటంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. గత నెల రోజుల వ్యవధిలో పక్షం రోజులపాటు శిక్షణకు దూరమైనట్లు వారు చెబుతున్నారు. దాదాపుగా వాకర్లది కూడా ఇదే పరిస్థితి.

పాడి-పంట

వేపాకుల కషాయంతో..

తెగుళ్లకు చెక్..



వేపాకుల కషాయం తయారు చేస్తున్న రైతులు

విజయనగరం ఫోర్ట్:

ప్రస్తుతం పంటలు సాగులో ఉన్న కాలమిది. తెగుళ్ల పంటలపై ఉధృతంగా దాడి చేసి రైతుకు విపరీతమైన నష్టాన్ని కలుగ జేసే కాలం కూడా ఇదే. ఈ పరిస్థితుల్లో ఆ తెగుళ్లను ఎదుర్కొవడం ఎలా..? ఉచితంగా కషాయం తయారు చేసుకుని రైతులు లబ్ధిపొందడం ఎలా అనే విషయాలను వ్యవసాయ శాఖ సంచాలకుడు ఎ.నాగభూషణరావు తెలిపారు. దానిలో భాగంగానే వేపాకుల కషాయం ఎలా తయారు చేసుకోవాలి. ఖర్చు ఎంత అవుతుంది. ఉపయోగాలు ఏంటి అన్న విషయాలను ఆయన వివరించారు.

వేపాకుల కషాయం తయార పద్ధతి..

తాజా వేపాకులను సేకరించి ఒక రాత్రి అంతా నీటిలో నానపెట్టాలి. తర్వాత రోజు ఆకులను మెత్తగా రుబ్బాలి. ఆ పేస్టు నుంచి నీరు తీసేయాలి. ఒక కిలో వేపాకుల రుబ్బుగా వచ్చిన పేస్టును 5 లీటర్ల నీటిని కలిపి పిచికారీ చేయాలి. ఎండిన ఆకుల పొడి అయితే 40 గ్రాముల పొడిని లీటరు నీటిలో కలిపి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఆ ద్రావణాన్ని వడకట్టి మొక్కలపై పిచికారీ చేయాలి. కానీ ద్రావణాన్ని వేడి చేయకూడదు.

ఉపయోగాలు..

వేపాకుల కషాయాన్ని వరి పంట, మొక్కజొన్న, కూరగాయల పంటను ఆశించే పురుగుల నివారణకు ఉపయోగించవచ్చు.

వేప నూనె..

మార్కెట్లో లీటరు వేపనూనె రూ.180కు దొరుకుతుంది. సాధారణంగా క్రిమి సంహారక మందుల దుకాణాల్లో వేప నూనె లభిస్తుంది. కల్తీ కానీ సరుకు కోసం పేరున్న డీలర్ల నుంచి నూనె కొనుగోలు చేస్తే మంచిది. వేప నూనె అన్ని పంటలకు చీడ పీడలు సోకకుండా నియంత్రణకు వాడతారు.

వాడే పద్ధతి..

10 లీటర్ల నీటిలో 50 ఎంఎల్ (10 టీస్పూన్లు) వేపనూనె కలిపి 5 శాతం ద్రావణం తయారు చేయాలి. నీరు, నూనె బాగా కలిసేలా ఎదైనా చెక్క గరిటెతో కలపాలి. 10 లీటర్ల ద్రావణంలో 1 పెద్ద చెంచాడు సబ్బుపొడి వేసి కలియబెట్టాలి. అలా చేయడం వల్ల ద్రావణం ఆకులకు అంటుకుంటుంది. దాన్ని వెంటనే పంటపై పిచికారీ చేసుకోవాలి. లేకపోతే నీటి నుంచి నూనె వేరై బుడగలుగా కనిపిస్తుంది. పంటపై పిచికారీ చేసినపుడు ఆకులపై మచ్చలు ఏర్పడి మందంగా మారుతుంది. ఈ ద్రావణాన్ని పంటపై వారానికి ఒక సారి పిచికారీ చేయాలి.

ఉపయోగం..

ఇది ఆకు ముడత పురుగును నియంతిస్తుంది. గుడ్డు దశ వంటి తొలి దశలో కీటకాల నిర్మూళనకు వేపనూనె బాగా పని చేస్తుంది. వరి పంటను ఆశించు పేనుబంక, తెల్లదోమ, కాండం తొలుచు పురుగులను నియంత్రిస్తుంది.

ఇదేమి తీరు

- అధికారుల తప్పులకు ఉపాధ్యాయులకు శిక్ష
- కప్పిపుచ్చుకునేందుకు బెదిరింపులు
- నెలరోజుల తర్వాత వెలుగు చూస్తున్న బదిలీల పొరపాట్లు
- ఒక్కొక్కరికి ఒక్కో న్యాయం

శ్రీకాకుళం:

జిల్లాలో విద్యాశాఖాధికారులు చేసిన పొరపాట్లు వల్ల ఉపాధ్యాయులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. అధికారులు చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఉపాధ్యాయులను బెదిరింపు దోరణికి పాల్పడుతూ బలవంతంగా వారికి ఇష్టంలేని, అనుకూలం కాని ప్రాంతాలకు తరలిస్తున్నారు. బదిలీల ప్రక్రియ పూర్తయి సుమారు నెలరోజులు కావస్తుండగా అప్పట్లో చేసిన పొరపాట్లు ఇప్పుడు ఒక్కొక్కటీ వెలుగుచూస్తున్నాయి. ఉదాహరణకు జోగిమహంతి సుజాత అనే హిందీ పండిట్ కవిటి మండలం సిలగాం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పనిచేస్తూ గత నెలలో జరిగిన బదిలీల ప్రక్రియలో కంచిలి మండలం ఎంఎస్ పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను కోరుకున్నారు. ఈ పాఠశాలలో రెండు హిందీ పండిట్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు బదిలీల కౌన్సెలింగ్‌లో చూపించడం వల్ల రెండో పోస్టును ఈమె కోరుకున్నారు. ఉత్తర్వులు తీసుకొని కొత్త పాఠశాలలో చేరారు. ప్రస్తుతం ఎంఈఓలను కేడర్ స్ట్రెంత్ పరిశీలించాలని ఆదేశించడంతో ఎంఎస్ పల్లిలో ఓ హిందీ పండిట్ పోస్టు మాత్రమే ఖాళీ ఉన్నట్లు తేలింది. రెండోది స్కూల్ అసిస్టెంట్ హిందీ పోస్టుగా తేలింది. అయితే రెండు పోస్టులను హిందీ పండిట్ పోస్టులుగా చూపించడంతో సుజాత ఆ పాఠశాలను కోరుకున్నారు. రెండు పండిట్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చూపించడం టెక్కలి ఉప విద్యాశాఖాధికారి పరిధిలో జరిగిన పొరపాటు. అయితే దీనిని కప్పిపుచ్చుకునేందుకుగాను సదరు ఉపాధ్యాయినిని సోమవారం డీఈఓ కార్యాలయానికి పిలిపించి లేని స్థానాన్ని ఎలా కోరుకున్నారని, తక్షణం తాము ఇచ్చిన కొత్త స్థానానికి వెళ్లకుంటే జీతానికి నోచుకోవని, ఉద్యోగం పోయే పరిస్థితి కూడా ఉంటుందని బెదిరించినట్టు సమాచారం. సుజాతకు తాజాగా రేగిడి ఆమదాలవలస మండలం కాగితాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను కేటాయించి అక్కడకు వెళ్లి చేరాలని విద్యాశాఖాధికారులు హుకుం జారీ చేశారు. ఆమె ఎంతగా రోదించినా అరణ్య రోదనే అయింది. ఇదిలా ఉంటే 2002 హిందీ పండిట్లకు ఇటీవల పోస్టింగులు ఇచ్చినప్పుడు ఖాళీగా ఉన్న హిందీ పండిట్ పోస్టులన్నింటినీ నింపేశారు. ఇంకా చాలకపోవడంతో ఎగినెస్ట్ పోస్టుగా ఎస్‌జీటీ స్థానాలలో కొందరు హిందీ పండిట్లను నియమించిన విషయం పాఠకులకు విదితమే. ఇటువంటి నేపథ్యంలో ప్రస్తుతం రేగిడి ఆమదాలవలస మండలం కాగితాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హిందీ పండిట్ పోస్టు ఖాళీ ఎలా వచ్చిందన్నది ఏ ఒక్కరికీ అంతుపట్టడం లేదు. ఇది కూడా అధికారుల పొరపాటా, అక్కడ ఉన్న 2002 హిందీ పండిట్‌ను వేరొక చోటుకి పంపించారా అన్నది అధికారులకే తెలియాలి. ఇదిలా ఉంటే రేగిడి ఆమదాలవలస మండలం బూరాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గణితం స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గ్రంథి రోజారమణి ఇటీవల జరిగిన బదిలీల్లో సంతకవిటి మండలం గరికపాడు ఎంపీయూపీ స్కూల్‌ను ఎంపిక చేసుకున్నారు. తాజాగా జరిపిన కేడర్ స్ట్రెంత్ లెక్కల్లో స్కూల్ అసిస్టెంట్ గణితం పోస్టు గరికపాడులో లేనట్లు బయటపడింది. దీంతో ఈమెను కూడా డీఈఓ కార్యాలయానికి పిలిపించుకొని వేరొక పాఠశాలను కేటాయిస్తామని, అక్కడకు వెళ్లాలని ఆదేశించారు. అయితే ఏ కారణంగానో తెలియకున్నా ఆమెను ఖాళీ లేని గరికపాడు ఎంపీయూపీ పాఠశాలలోనే ఎగినెస్ట్ పోస్టుతో కొనసాగించాలని విద్యాశాఖాధికారులు నిర్ణయించారు. దీని వెనుక ఎవరి సిఫారసులు ఉన్నాయా, అవినీతి ఉందా అన్నది అటుంచితే రోజారమణికి ఓ న్యాయం, సుజాతకు మరో న్యాయం చేయడంపై ఉపాధ్యాయులు తప్పుబడుతున్నారు. ఎగినెస్ట్ పోస్టుల్లో కొనసాగించవచ్చన్నది రోజారమణి, డీఎస్సీ 2002 హిందీ పండిట్ల విషయంలో తేటతెల్లమైంది. అటువంటప్పుడు సుజాతకు అటువంటి న్యాయం చేయకుండా పూర్తిగా డివిజన్‌నే మార్చేస్తూ సుదూర ప్రాంతానికి తరలించడంపై సర్వత్రా ఆక్షేపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉపాధ్యాయ సంఘాలు నోరువిప్పకపోవడం కూడా విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అందరికీ సమన్యాయం చేయాలని, తప్పుచేసిన అధికారులపై కూడా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. విద్యాశాఖాధికారులు ఇటువంటి తప్పిదాలు చేయడం పట్ల ఎస్‌టీయూ నాయకుడు పేడాడ ప్రభాకరరావు, యూటీఎఫ్ నాయకుడు ఉమాశంకర్, డీటీఎఫ్ నాయకుడు కె.అప్పలరాజు తదితరులు తప్పుబడుతున్నారు. ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా తప్పులను సరిచేయాలే తప్ప అధికారులను రక్షించేలా బలవంతపు బదిలీలు చేయడం సరికాదని వారంటున్నారు. అలా కాని పక్షంలో ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరిస్తున్నారు.

సీఐపీఎస్ సదస్సుకు ఐటీడీఏ పీవో

సీతంపేట: హైదరాబాద్‌లో రెండురోజుల పాటు జరగనున్న సీఐపీఎస్(సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ పబ్లిక్ సిస్టమ్) సదస్సుకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్ వెళ్లారు. ఈ నెల 29, 30 తేదీల్లో జరగనున్న ఈ సదస్సులో ఆయన పాల్గొంటారు.

30న జాబ్‌మేళా

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళంలోని బలగ హాస్పటల్ జంక్షన్‌లో(పెట్రోల్ బంక్‌కు సమీపంలో)ని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ నెల 30వ తేదీన జాబ్‌మేళా జరగనుందని జిల్లా ఉపాధి అధికారి దుంపల అరుణ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రక్షా సెక్యూరిటీ సర్వీస్ లిమిటెడ్, ఏపీ(సెక్యూరిటీ గార్డు పోస్టులు), బోనంజ హ్యూమన్ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం(సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులు) కంపెనీల్లో ఉద్యోగాల భర్తీకి ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ ఉద్యోగాలకు కనీసం టెన్త్ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు పాస్‌ఫొటోలతో బుధవారం ఉదయం 10 గంటలకు జాబ్‌మేళాకు హాజరుకావాలని సూచించారు.

వంశధారలో పెరుగుతున్న వరద

హిరమండలం: వంశధార నదిలో నీటి ప్రవాహం పెరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా క్యాచ్‌మెంటు ఏరియా ఒడిశాతో పాటు నది పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు పడటంతో గొట్టా బ్యారేజీ వద్ద నదిలో 37.70 మీటర్ల నీరు నిల్వ ఉంది. 28128 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుంది. దీంతో పాటు మహేంద్రతనయ నుంచి నీరు వచ్చి చేరుతోంది. సోమవారం సాయంత్రం నాటికి 22 గేట్లు 50 సెంటీమీటర్లు పైకి లేపి 27,563 క్యూసెక్కుల నీరు దిగువకు విడిచి పెడుతున్నారు. కుడి, ఎడమ కాలువలకు 485 క్యూసెక్కులు 1000 క్యూసెక్కుల చొప్పున నీటిని విడిచిపెడుతున్నట్టు డీఈ ప్రభాకర్ తెలిపారు. ఇలా వర్షం పడినట్లైతే అర్ధరాత్రికి నదిలో మరో 40 వేలు క్యూసెక్కుల నీరు పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో కిడ్నీ రోగులకు నెలకు రూ. 2500 పింఛన్ మంజూరు చేసేందుకు జీవో 418ని ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు జి.సి.కిషోర్ కుమార్ తెలిపారు. కిడ్నీ వ్యాధితో స్టేజ్ 3, 4, 5తో బాధపడుతూ, ప్రభుత్వ డయాలసిస్ కేంద్రాల్లో వైద్య సేవలు పొందుతున్న వారు మాత్రమే అర్హులని అన్నారు. సంబంధిత రోగులు పింఛన్లు కోసం వారి దరఖాస్తులు డయాలసిస్ పొందుతున్న ఆస్పత్రుల్లో సూపరింటెండెంట్‌లకు అందజేయాలని, వారు నిర్ణయించిన తర్వాత పింఛన్‌కు సిఫార్సు చేస్తారని పేర్కొన్నారు. జిల్లాలో రిమ్స్, పాలకొండ, టెక్కలి, పలాస, సోంపేట ప్రభుత్వ ఆస్పత్రులలో ఈ సదుపాయం ఉందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రేషన్‌కార్డు, ఆధార్, బ్యాంకు ఖాతా సంఖ్య, బాంకు వివరాలు ఉండాలని పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

- మామిడి తోటలో ఉరివేసుకొన్న వైనం
- ఉపాధి దొరకక మనస్తాపానికి గురైన జగన్



మామిడితోటలో ఉరివేసుకున్న జగన్

రాజాం సిటీ:

మండల పరిధి గురవాం గ్రామానికి చెందిన కొట్టిశ జగన్(35) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక నగరపంచాయతీ పరిధిలోని డొంకలమిల్లు సమీపంలో మామిడి తోటలో చెట్టుకు వేలాడుతున్న ఈయన మృతదేహాన్ని చూసిన కొంతమంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో విషయం బయటపడింది. సంఘటనా స్థలానికి సంతకవిటి ఎస్సై ఎస్.చిరంజీవితో పాటు పోలీసులు చేరుకొని వివరాలు సేకరించి మృతుని కుటుంబీకులకు సమాచారం అందించారు.

వ్యసనమే కారణమా...

ఆత్మహత్యకు పాల్పడిన జగన్‌కు పదేళ్ల క్రితమే వివాహం జరిగింది. ఈయనకు భార్య ఉమతో పాటు కుమార్తె ఈశ్వరి, కుమారుడు ముఖేష్ ఉన్నారు. గత ఏడాది వరకు వీరి జీవితం అన్యోన్యంగానే సాగింది. కాస్తోకూస్తో పొలం ఉంది. డ్రైవింగ్ నేర్చుకున్న జగన్ ఇతరుల ఆటోలకు అద్దెంగ్ డ్రైవర్‌గా వెళుతూ అదనపు సంపాదన తెస్తుండేవాడు. ఇంటివద్ద భార్యా పిల్లలు అంటే అమితమైన ప్రేమతో వ్యవహరించేవాడు. ఇటీవల ఈయన మద్యానికి బానిసైనట్టు తెలిసింది. వ్యసనం అధికం అవడంతో పూటుగా తాగుతుండేవాడని కొంతమంది గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఈయన అధికంగా మద్యం సేవిస్తుండడంతో ఇంటి వద్ద భార్యాభర్తల మధ్య వివాదం జరిగినట్టు గ్రామస్తులు పేర్కొన్నారు. గత పది రోజులుగా ఆటోకు డ్రైవర్‌గా వెళ్లేందుకు ప్రయత్నించగా ఆటో యజమానులు ఈయన మద్యం సేవించడాన్ని చూసి ఆటో నడిపేందుకు ఇవ్వడంలేదు. దీంతో అటు ఇంటికి చేరక, ఇటు ఉపాధిలేక మనస్తాపానికి గురైన ఈయన ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిసింది. సోమవారం తెల్లవారుజామున మామిడిచెట్టుకు కొబ్బరిపీచు తాడుతో ఉరివేసుకొని ఈయన మృతిచెంది ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. వివరాలు సేకరించిన పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



జగన్(ఫైల్)

మా నాన్నకు ఏమైంది?

విషయం తెలుసుకున్న వెంటనే మృతుని భార్యా పిల్లలతో పాటు బంధువులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహం వద్ద బోరున విలపించారు. చెట్టు నుంచి దించిన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజాం సీహెచ్‌సీకి పోలీసులు తరలించారు. అక్కడకు చేరుకున్న మృతుని పిల్లలు బిక్కమొహాలతో మిన్నకుండిపోయారు. అమ్మా నాన్నకు ఏమైందమ్మా అంటూ తమ తల్లిని అడిగిన తీరు పలువురిని కంటతడిపెట్టించింది.

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

టెక్కలి రూరల్: నవమాసాలు మోసి కని, పెంచిన కుమారుడు ప్రమాదంలో గాయపడి అపస్మారక స్థితిలో ఉండడాన్ని ఆ తల్లి జీర్ణించుకోలేకపోతుంది. జీవచ్ఛవంలా తన కళ్ల ముందే మంచానికే పరిమితమైన కుమారుడిని బతికించుకొనేందుకు ఆ తల్లి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది. కుమారుడు బతకాలంటే వచ్చే నెల 3వ తేదీ లోపు శస్త్ర చికిత్స చేయాలని, లేకుంటే బతకడమే కష్టమని వైద్యులు తెలపడంతో ఆ తల్లి కన్నీరుమున్నీరవుతుంది. వివరాల్లోకి వెళితే... మండలంలోని సీతాపురం గ్రామానికి చెందిన కూన విజయ్‌కుమార్‌కు రెండు నెలల కిందట జరిగిన ఓ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పుడు వైద్యం నిమిత్తం శ్రీకాకుళం తీసుకువెళ్లగా ఆరోగ్యశ్రీ ద్వారా కొంతవరకు వైద్యం చేశారు. మిగతా వైద్యం కోసం తన ఇంట్లో ఉన్న బంగారం, సామగ్రిని అమ్మి, మరికొంత డబ్బును అప్పుచేసి మరి కుమారుడిని బతికించుకునేందుకు ప్రయత్నించింది. వైద్యులు విజయ్‌కుమార్ తలకు ఆపరేషన్ చేసి తలలో పెంకును తొలగించారు. అప్పటినుంచి తన కుమారుడు మంచానికే పరిమితమై పోవడంతో తల్లి లక్ష్మి గుండె తట్టుకోలేకపోయింది. వైద్యం చేసేందుకు తన వద్ద డబ్బు లేకపోవడంతో సహాయం కోసం ఎదురుచూస్తోంది. దాతలు దయతలచి తమ కుమారుడిని ఆదుకోవాలని లక్ష్మి వేడుకుంటుంది. సాయం చేయాలనుకునేవారు లక్ష్మి ఎస్‌బీఐ అకౌంట్ నంబర్ 31616012327కు డబ్బు పంపించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

- తనయుడిని బతికించాలని ఓ తల్లి వేడుకోలు



మంచంపట్టిన విజయ్‌కుమార్

ఎండీఎం నిర్వాహకులను కొనసాగించాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్:

మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులుగా పనిచేస్తున్న వారికి యథావిధిగా కొనసాగించాలని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించవద్దని కోరారు. ఈ మేరకు ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం బిల్లులు సకాలంలో చేయకపోవడంతో నిర్వాహకులు అప్పులు చేసి పెడుతున్నారన్నారు. మెస్ బిల్లులు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించినా, ఇప్పటివరకు ఆచరణలో రాలేదన్నారు. సుమారుగా 16 సంవత్సరాలుగా ఈ పథకంను ఈ సంఘాల వారు నిర్వహిస్తున్నారని, అయితే ఈ వ్యవస్థను నిర్వీర్యం చేసి, ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. కోడిగుడ్డు పెట్టని రోజున ప్రతి విద్యార్థికి రూ. 2.35పై మినహాయింపు చేయాలని ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్డు పరిమాణం పెంచాలని, సకాలంలో మెస్ బిల్లులు చెల్లించాలని కోరారు. నిర్వాహకులకు గౌరవ వేతనం నెలకు రూ. 10 వేలకి పెంచాలని అన్నారు. పాఠశాల ఆవరణలో వంట శాలలు, తాగునీరు, ఇతర వసతులు కల్పించాలని, అందరికీ గ్యాస్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.సత్యనారాయణ, మురళీధరరావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

కానరాని నిఘా!

- బీఆర్‌ఏయూలో కొనసాగుతున్న ర్యాగింగ్
- నేరుగా వీసీకి ఫిర్యాదు చేసిన జూనియర్ విద్యార్థులు
- ఆరుగురిపై సస్పెన్షన్‌కు కమిటీ సిఫార్సు



ఎచ్చెర్ల క్యాంపస్:

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం... ఇది ప్రభుత్వ విద్యా సంస్థ, స్వేచ్ఛ కాస్త ఎక్కువగా ఉంటుంది. గతంలో ర్యాగింగ్ ఫ్రీక్యాంపస్‌గా మంచి పేరు ఉంది. అయితే ప్రస్తుతం ఇక్కడ ర్యాగింగ్ ప్రధాన సమస్యగా మారుతుంది. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు, విద్యా సంస్థలు ప్రత్యేకంగా ర్యాగింగ్ నియంత్రణపై దృష్టి పెడుతున్నాయి. క్యాంపస్‌ల్లో, కళాశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు, ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేక డ్రెస్ కోడ్ వంటివి అమలు చేస్తున్నారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో మాత్రం ప్రథమ సంవత్సరం విద్యార్థులను సీనియర్ విద్యార్థులతో వేరు చేసే చర్యలు ఉండటం లేదు. తరగతి గదులు, వసతి గృహాల్లో సీనియర్ విద్యార్థుల వికృత చేష్టలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2017–18 విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభమై రెండు నెలలు గడుస్తుంది. అయినా ర్యాగింగ్ ఛాయలు కనిపిస్తున్నాయి. కొందరు విద్యార్థులు వ్యక్తిగత సమాచారం లేకుండా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు సైతం ఫిర్యాదులు చేశారు.

మొక్కుబడిగా పర్యవేక్షణ

వర్సిటీలో ఫ్లెక్సీలు ప్రదర్శన, అవగాహన సదస్సులు ఏర్పాటు, ర్యాగింగ్ నియంత్రణ కమిటీలు, స్క్వాడ్‌లు ఏర్పాటు చేసి చేతులు దులుపు కుంటున్నారు తప్ప, కనీసం పర్యవేక్షణ ఉండటం లేదు. దీంతో మహిళా వసతి గృహం నాగావళిలో, పురుషుల వసతి గృహం వంశధారలో ర్యాగింగ్ కొనసాగుతుంది. మహిళా, పురుషుల వసతి గృహాల్లో సీనియర్లను సార్, మేడమ్ అని పిలవటం, పొద్దున్న లేచిన వెంటనే గుడ్ మార్నింగ్ చెప్పటం, రీడింగ్ గదుల్లోకి జూనియర్లు నిషేధం, వసతి గృహం మధ్యలో ఉన్న ఖాళీ ఆటస్థలంలోకి అనుమతించక పోవటం, సీనియర్లకు భోజనం ప్లేట్‌లో పట్టి అందించటం, ఎస్‌డీ(సెల్ఫ్ డిటేల్స్) చెప్పమనడం వంటి అంశాలు చోటు చేసుకుంటున్నాయి. మహిళా వసతి గృహంలో సీనియర్ విద్యార్థినులు జూనియర్లను తోటి మహిళలు అని కూడా చూడకుండా చున్నీలు లేకుండా క్యాట్ వాక్ చేయమనం వంటి వికృత చేష్టలకు పాల్పడుతున్నారు అన్న విషయం ప్రస్తుతం వర్సిటీలో చర్చనీయాంశంగా మారింది. జూనియర్ విద్యార్థులు కొందరు ఈ విషయాలను బయటకు చెప్పుకోలేక సిక్ లీవ్ పేరుతో ఇళ్లకు వెళ్లిపోతున్నారు. వసతి గృహంలో ర్యాగింగ్ అవగాహన సదస్సులు, నియంత్రణ కమిటీల అవగాహన కార్యక్రమాలు సైతం మొక్కుబడిగా సాగుతున్నాయి. వసతి గృహం క్యాంపస్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు, అధికారుల ప్రత్యేక నిఘా, జూనియర్ విద్యార్థుల నుంచి రహస్య ఫీడ్ బ్యాక్ సేకరణ వంటివి ఉంటే చాలా వరకు ర్యాగింగ్ నియంత్రించ వచ్చు. అతిగా ర్యాగింగ్‌కు పాల్పడుతున్న విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇస్తే చాలావరకు నియంత్రణ సాధ్యం అవుతుంది.

బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 22న వంశధార వసతి గృహంలో వివాదం చోటు చేసుకుంది. సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడ్డారని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు, న్యాయ శాస్త్రం విద్యార్థులు ఈ నెల 23న ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ గొల్లపల్లి నాగేశ్వరరావుకు నేరుగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై ప్రిన్సిపాల్ పెద్దకోట చిరంజీవులు, ఛీఫ్ వార్డెన్ బిడ్డిక అడ్డయ్యతో కూడిన కమిటీ వేశారు. ఈ నిజనిర్ధారణ కమిటీ సమగ్రంగా విచారణ నిర్వహించింది. అయితే మెస్‌లో విద్యార్థుల మధ్య వివాదం చోటు చేసుకుందని, ర్యాగింగ్‌కు ఆ సంఘటనతో సంబంధం లేదని నివేదిక ఇచ్చారు. ప్రస్తుతం ఉన్నతాధికారులు పరిశీలనలో ఈ నివేదిక ఉంది. కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ విద్యార్థులు నలుగురు, న్యాయ విభాగం విద్యార్థులు ఇద్దరిని నిజనిర్ధారణ కమిటీ సభ్యులు సస్పెన్షన్‌కు సిఫార్సు చేశారు. ఈ నేపథ్యంలో చర్యలు ఎలా ఉంటాయో వేచి ఉండవల్సిందే.

ప్రత్యేక నిఘా

ర్యాగింగ్‌పై ప్రత్యేక నిఘా పెడుతున్నట్టు ఇన్‌చార్జి వీసీ గొలపల్లి నాగేశ్వరరావు చెప్పారు. ఈ నెల 22న జరిగిన సంఘటనపై విద్యార్థుల ఫిర్యాదు మేరకు నిజనిర్ధారణ కమిటీ నియమించామన్నారు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా విద్యార్థులపై చర్యలు ఉంటాయని చెప్పారు. ర్యాగింగ్ పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నట్టు తెలిపారు.

15 గ్రామాలకు రాకపోకలు బంద్



విద్యార్థులను వరద నీటి నుంచి దాటిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస మండలం కేదారిపురం పంచాయతీ కంబిరిగాం గ్రామం వద్ద గల వంతెనకు వరద నీరు ముంచెత్తింది. ఆదివారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేని వర్షాలకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. పలాస పట్టణం నుంచి పెదంచల వెళ్లే ఆర్అండ్బీ రహదారిలో సుమారు 15 గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయి. పరిసర ప్రాంతాలతో పాటు ఒడిశా, మహేంద్రగిరులపై కురిసిన వర్షానికి ఒక్కసారిగా వరదనీరు వచ్చి చేరడంతో వరి పొలాలన్నీ నీటమునిగాయి. 24 గంటలుగా ప్రవహిస్తున్న వరద నీరు తగ్గకపోవడంతో ప్రజలంతా తమ గ్రామాలకే పరిమితమయ్యారు.

ఇళ్లలోకి వర్షపు నీరు



వర్షపు నీటిని తోడుతున్న గ్రామస్తురాలు

సారవకోట: మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నౌతళ గ్రామంలోని పలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి సమీపంలో ఉన్న పొగడవెల్లి గెడ్డ, పెద్దగెడ్డలలో నీరు ఉద్ధృతంగా ప్రవహించడం, కొండ వాగుల నుంచి నీరు ఒక్కసారిగా రావడంతో ఇళ్లల్లోకి నీరు చేరింది. ఇప్పటికే ఈ రెవెన్యూ పరిధిలోని మూడు రోజుల నుంచి సుమారు 200 ఎకరాల వరకు తంపర భూములు మునిగిపోయి ఉన్నాయి. ఆదివారం రాత్రి కురిసిన భారీవర్షానికి ఇళ్లలోకి నీరు చేరడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు.

నీట మునిగిన వంతెన



వంతెన వద్ద అడ్డంగా ఉన్న వ్యర్థాలను తొలగిస్తున్న యువకులు

వీరఘట్టం: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వట్టిగెడ్డకు వరద నీరు పోటెత్తింది. దీంతో సోమవారం దశుమంతపురం గ్రామ సమీపంలో ఉన్న వంతెన నీట మునిగింది. వంతెన పై నుంచి నీటి ప్రవాహం ఉద్ధృతంగా ఉండడంతో దశుమంతుపురం గ్రామానికి ఇతర గ్రామాల నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. వరదలో కొట్టుకు వచ్చిన వ్యర్థాలు వంతెన ప్రథమ భాగంలో అడ్డంగా ఉండిపోవడంతో గ్రామ యువత కదిలి ఆ చెత్తను తొలగించారు. అయితే సోమవారం సాయంత్రానికి ప్రవాహం అధికమైంది.

అమ్మో వరద



మూడురోజులగా నీటి ముంపులో ఉన్న గారమ్మకాలనీ

పాలకొండ రూరల్: మూడు రోజులుగా పాలకొండ నియోజకవర్గ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు నదులు, చెరువులు, వాగులు, గెడ్డలు, కాలువలు పొంగి పొర్లడంతో వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. పాలకొండ మండలంలో వర్ష ఉద్ధృతికి ఓని గెడ్డ, పొతుల గెడ్డ పోటెత్తాయి. దీంతో మండలంలో రాజుపేట, భాసూరు, అన్నవరం, అంపిలి, గోపాలపురం, చిన్న, పెద్ద మంగళాపురం, యరకారాయపురం గ్రామాల్లో దాదాపు ఆరు వందల ఎకరాల వరిపంట ముంపునకు గురికాగా, నాగావళి ఎండ కాలువకు మరోవైపు ఉన్న బుక్కూరు, తంపటాపల్లి, తుమరాడ తంపర భూములు పూర్తిగా జలమయమయ్యాయి. వరద నీటి కారణంగా నగర శివారుల్లో ఉన్న కాలనీలు, మండలంలో లోతట్టు గ్రామాలు నీటి ముంపునకు గురవుతున్నాయి. సోమవారం నాటికి మండలంలోని అవలంగి, అంపిలి, అన్నవరం, గోపాలపురం తదితర గ్రామాల్లోకి నీరు చేరింది. అలాగే పంచాయతీలోని గారమ్మ కాలనీ జల దిగ్బంధంలో ఉంది. అక్కడ రహదారులు, డ్రైనేజీలు లేకపోవటంతో నీరు నిలిచిపోయింది. రెవెన్యూ అధికారులు తమ సిబ్బందితో కలసి ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. ఆర్డీవో రెడ్డి గున్నయ్య, తహసీల్దార్ జీ.మంగు, ఆర్ఐలు రమేష్ బాబు, తిరుపతిరావులతో కూడిన బృందాలు మండలంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి.

వాన బీభత్సం

కొత్తూరు: రెండు రోజుల నుంచి కొత్తూరులో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు పొంగి పొర్లుతున్నాయి. దీంతో చెరువులు నిండి వరద నీరు పొలాల్లోకి చేరుతోంది. మండలంలోని నీలకంఠాపురం ఊర చెరువు గట్టు వర్షానికి కోతకు గురై గండి పడింది. నీలకంఠాపురం నుంచి దాశరథిపురం, కాశీపురంతో పాటు పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. మండలంలోని ఎన్ఎన్ కాలనీ ఆంజనేయ విగ్రహం సమీపంలో వీధిలోకి వర్షం నీటితో పాటు హడ్డుబంగి గెడ్డ నీరు చేరడంతో ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో అక్కడి వారికి రాత్రంతా నిద్రలేకుండా పోయింది. కర్లెమ్మ, కలిగాం, వీఎన్పురంతో పాటు పలు గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. ఊర చెరువుకు పడిన గండిని తక్షణమే పూడ్చాలని గ్రామానికి చెందిన గొంటి రమేష్, బూర్లె శ్రీనివాసరావుతో పాటు పలువురు రైతులు కోరారు. పూర్తి స్థాయిలో గండిపడితే వందలాది ఎకరాలు పంట పొలాలు నాశనం అవుతాయన్నారు.

పంట పొలాలు మళ్లీ ముంపు బారిన పడుతున్నాయి. ఒడిశాలోని క్యాచ్మెంట్ ఏరియా, జిల్లావ్యాప్తంగా మూడురోజులుగా వానలు కురుస్తుండడంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. సారవకోట, కాశీబుగ్గ, వీరఘట్టంలో దశమంతుపురం వంటి చోట్ల ప్రజల రాకపోకలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో మురుగునీరు వర్షపు నీటితో కలిసి ఇళ్లలోకి వస్తుండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.



పాతపట్నం: చాకిపల్లి వద్ద రహదారిపై వరద నీరు



పాలకొండ: బీసీ బా

ఆందోళనలో రైతులు

టెక్కలి రూరల్: మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల కారణంగా మండలంలోని లింగాలవలస గ్రామంలోని కొండల దిగువ ఉన్న సుమారు 25 ఎకరాల వరకు పంట నీటిలో మునిగిపోయింది. లింగాలవలసకు సమీపంలోని కొండపై కురిసిన వర్షాల కారణంగా నీరు పల్లపు ప్రాంతాలైన పొలాలు వెంబడి ప్రవహించడంతో పంట నీట మునిగింది. మండాపొలం కాలనీ, అయ్యప్పనగర్, ఎన్టీఆర్ కాలనీ తదితర ప్రాంతాలు నీట మునిగిపోయి చెరువులను తలపిస్తున్నాయి.



ఉద్ధృతంగా పారుతున్న గంగాధరపేట సమీపంలోని వాగు

పొంగిపొర్లుతున్న బెండి గెడ్డ



పొలాలను పరిశీలిస్తున్న తహసీల్దార్, వ్యవసాయాధికారులు

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు మండలంలో వానలు ముంచెత్తాయి. మరో పక్క ఒడిశాలో కురుస్తున్న భారీ వర్షాలకు బెండి గెడ్డకు వరద పోటు ఎక్కువ కావడంతో గెడ్డ పొంగిపొర్లుతోంది. దీంతో సమీపంలోని దాదాపు 974 ఎకరాల వరి పొలాలు వరద నీటిలో మునిగిపోయి కుళ్లిపోతున్నాయి. సోమవారం వజ్రపుకొత్తూరు తహసీల్దార్ సనపల రమణయ్య ముంపు ప్రాంతాలను పరిశీలించారు. వజ్రపుకొత్తూరు, పెద్దబడాం, సీతాపురం, బెండి, నగరంపల్లి, పూండిగళ్లీ, పెద్దబొడ్డపాడు ప్రాంతాల్లో పర్యటించి అక్కడ రైతులతో మాట్లాడారు. నువ్వలరేవు వద్ద వంతెన నిర్మాణం కారణంగా ఉప్పుటేరుకు అడ్డంగా గ్రావెల్తో అడ్డుకట్ట వేయడంతో వరద నీరు సముద్రంలోకి పోకుండా పొలాలపై పారుతోంది. దీని వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని సీతాపురం గ్రామానికి చెందిన రైతులు టి.ఢిల్లీరావు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

మోదుగువ



ఎల్.ఎన్.పేట: మండలంలోని మోదుగువలస కాలనీలోకి సోమవారం ఉదయానికే వరద నీరు వచ్చి చేరింది. ఎగువన ఉన్న కొండ ప్రాంతంలో కురిసిన వర్షం నీరు చింతల చెరువులోకి వచ్చి చేరుతుందని చెరువుకు నిర్మించిన చప్టా ద్వారా పంట పొలాల నుంచి మోదుగువలస కాలనీలోకి వస్తుందని గ్రామస్తుల
లోకి వరద నీరు వస్తోందని
వల ఉన్న పంట పొలాల్లో
నిర్మించినప్పటి నుంచి ఇదే
గత ఏడాది వినాయక చవి
కింజరాపు రామ్మోహన్నాయ
ఎగువ ప్రాంతంలో రక్షణ
హామీ ఇచ్చారని, ఏడాది
కాలనీ వాసులు గుర్తు చేస్తు



కొత్తూరు మండలం నీలకంఠాపురం వద్ద
ఊర చెరువుకు పడిన గండి

లురర వసతి గృహాన్ని చుట్టుముట్టిన వర్షపు నీరు



యం

లస కాలనీలోకి వరద నీరు



ల్.ఎన్.పేట: మోదుగువలస కాలనీలో పల్లం
ంతంలో ఉన్న ఇళ్లలోకి నీరు వచ్చిందని
ాపుతున్న బాధితులు


ు చెప్పారు. కాలనీలో పల్లం ప్రాంతంలో ఉన్న ఇళ్ల
ి బాధితులు వాపోయారు. చింతల చెరువుకు దిగు
వంశధార నిర్వాసితుల కోసం పునరావాస కాలనీ
పరిస్థితి ఏర్పడిందని కాలనీ వాసులు వివరించారు.
ి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన శ్రీకాకుళం ఎంపీ
ుడు కాలనీలోని వరద పరిస్థితి పరిశీలించి కాలనీకి
గోడ నిర్మించేందుకు అవసరమైన నిధులు ఇస్తానని
అవుతున్నా నిధుల మాటే లేకుండా పోయిందని
ున్నారు.

తెలుగే వెలుగు

నేడు తెలుగు భాషా దినోత్సవం

ఆంగ్లేయుడైన సీపీ బ్రౌన్ తెలుగు భాష రుచిని ఆజన్మాంతం ఆస్వాదించారు. శ్రీకృష్ణదేవరాయలు వంటి చక్రవర్తి 'దేశభాష లందు తెలుగు లెస్స' అంటూ వేనోళ్ల కీర్తించారు. మన భాష ఒడిలోనే పద్యాలు పురుడు పోసుకున్నాయి. తలకట్టులు తలెత్తుకున్నాయి. జాతీయాలు, నుడికారాలు, సామెతలు, సంధులు, సమాసాలు వంటి ప్రక్రియలు జవసత్వాలు నింపుకుని మనవైన సాహితీ సంపదను పరిపుష్టం చేశాయి. కానీ నేడు అమ్మభాషను నోరారా పలికే అదృష్టానికి చాలా మంది దూరమవుతున్నారు. ఆంగ్లంపై మక్కువతో ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా కీర్తి పొందిన తెలుగును తక్కువ చేస్తున్నారు. నేడు అమ్మ భాషకు పుట్టిన రోజు. ఈ రోజు నుంచైనా ప్రతి ఇంటిలో కనీసం వేమన పద్యమైనా వినిపించాలని ఆశిద్దాం. సుభాషితాలు మన విద్యార్థులకు కంఠతా రావాలని కోరుకుందాం. ఒకప్పటిలా తెలుగు అవధానాలు రసరమ్యంగా సాగాలని.. తెలుగు వెలుగులో మన చరిత్ర నిక్షిప్తం కావాలని ప్రార్థిద్దాం.

- ఇచ్ఛాపురం రూరల్, రాజాం



అ–అమ్మ, ఆ–ఆవుతో చదువులు మొదలు పెట్టిన వారు ఇప్పుడు చాలా గొప్ప స్థానాల్లో ఉన్నారు. ఇది కాదనలేని సత్యం. కానీ నేటి తరం ఏ ఫర్ యాపిల్‌కే ఓటేస్తోంది. అమ్మ, అరక, ఇల్లు, ఈగలను నేర్పించడానికి తల్లిదండ్రులు కూడా తటపటాయిస్తున్నారు. ఈ వైఖరి తెలుగు భాషకు ముప్పుగా పరిణమిస్తోంది. విద్యార్థి మొదలుకుని ఉద్యోగి వరకు అంతా తెలుగులో చదవాలని, మాట్లాడాలనే నిబంధన పెడితే గానీ భాష జీవం పోసుకునే పరిస్థితులు నేడు లేవు.

ప్రభుత్వ శాఖల్లో..

- తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలి.
- ప్రతి విభాగంలోనూ, అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ తెలుగు భాషను పటిష్టంగా అమలు చేయాలి.
- ముఖ్యంగా పాఠశాలల్లో ఇంగ్లీష్‌తోపాటు తెలుగు బోధనకు ప్రాధాన్యమివ్వాలి.
- తెలుగుభాష రక్షణ, అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖకు పెద్ద ఎత్తులో నిధులు కేటాయించాలి.
- అన్ని స్థాయిల్లోనూ తెలుగును నిర్బంధంగా అమలు చేయాలి.
- రాష్ట్ర సచివాలయం నుంచి గ్రామ సచివాలయం వరకు ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలి.
- పోటీ పరీక్షల్లో తెలుగు మాధ్యమం అభ్యర్థులకు ఐదు శాతం అదనపు మార్కులు ఇవ్వాలి. ప్రశ్నపత్రాలు తెలుగులోనే ఉండాలి.
- తెలుగుకు ప్రాచీన అర్హత, అడ్డంకులు తొలగే నేపథ్యంలో భాషాభివృద్ధికి కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు రావాలి.
- ప్రాచీన తెలుగు అధ్యయన సంస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.
- అధికార భాషా సంఘానికి అధికారాలు, విధులు, నిధులు ఇచ్చి స్వయంప్రతిపత్తి కల్పిస్తూ పునరుద్ధరించాలి.
- పాలన కూడా మాతృభాషలోనే సాగాలి.

ప్రాచీన హోదాకు వైఎస్ఆర్ కృషి చేశారు...



తెలుగుకు ప్రాచీన హోదా కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎంతో కృషి చేశారు. తెలుగు భాష కమ్మదనం మరే భాషకు రాదు. పిల్లలు ఆంగ్ల మీడియం చదువుతున్నా మాతృభాషను మరిచిపోకుండా తల్లిదండ్రులు, ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు కృషిచేయాలి.

– కంబాల జోగులు, రాజాం ఎమ్మెల్యే.

జీవనది లాంటిది



తెలుగు భాష జీవనది లాంటిది. నదిలో ఉపనదులు చేరినట్లు తెలుగుభాషలో ఎన్నో అన్యభాషాపదాలు చేరినప్పటికీ తన వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా ప్రజలు భావవ్యక్తీకరణకు ఉపయోగపడుతుంది. దేశభాషలందు తెలుగు లెస్స అని నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది.

– గార రంగనాథం, జిల్లా అధికార భాషా సంఘం సభ్యులు, రాజాం.

రిజర్వేషన్లు కల్పించాలి



అమ్మ నుంచి నేర్చుకున్న కమ్మనైన భాషలోనే పిల్లలకు విద్యాభ్యాసాన్ని ప్రారంభించాలి. పరాయి భాషలో చదువుకునే కిరాయి సంస్కృతికి స్వస్తి చెప్పాలి. ఒకటో తరగతి నుంచి పీజీ వరకు తెలుగులోనే చదువుకునే అవకాశం కలిగించాలి. తెలుగు మాధ్యమ విద్యార్థులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలి.

– పీబీకే శర్మ, తెలుగు భాషోపాధ్యాయుడు

భాష సొగసు తెలియాలి



తెలుగు భాషలోని వ్యావహారిక శైలి చాలా మధురంగా ఉంటుంది. దీని సొగసును చెప్పడానికి ఆధునిక కథలను పాఠాల్లో ప్రవేశపెట్టాలి. పిల్లల్లో తెలుగు వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంచాలి.

– ఎంఎల్ కామేశ్వరమ్మ, విశ్రాంతి తెలుగు భాషోపాధ్యాయురాలు



'అ' రూపం అపురూపం

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన సైకత శిల్పి తరణీ ప్రసాద్ మిశ్రా సైకత శిల్పం రూపొందించారు. తెలుగు-వెలుగు పేరిట రూపొందించిన సైకత శిల్పం స్థానికులను ఆకట్టుకుంటోంది. - ఎల్ఎన్ పేట



అందమైన ఆకృతి

మండలంలోని జేబీటీ పాఠశాల విద్యార్థులు మంగళవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా సోమవారం తెలుగు భాష ఆకారంలో ఇలా కూర్చుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. -సారవకోట

కిడ్నీవ్యాధిగ్రస్తులను ఆదుకోండి

- తక్షణం తాగునీటి ప్లాంటు ఏర్పాటుచేయాలి
- గ్రీవెన్సుసెల్‌లో నందిగాం వాసుల వినతి



గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జేసీ కె.వి.ఎన్.చక్రధరబాబు, తదితరులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఉద్దానంతో పాటు నందిగాం మండలంలోని కిడ్నీ రోగులను ఆదుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు గ్రీవెన్స్ సెల్‌లో అధికారులను కోరారు. మండలంలోని జేఆర్ బొడ్డపాడు, కర్లపూడి, కల్లాడ, హర్సబాడ గ్రామాల్లో రోగులు పెరుగుతున్నారని వారికి మెరుగైన వైద్యం, పరీక్షలు, మందులు అందించాలని జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబుకు వినతిపత్రం అందజేశారు. సోమవారం జేసీ అధ్యక్షతన గ్రీవెన్స్‌సెల్ నిర్వహించారు. నందిగాం మండలంలో తక్షణ చర్యలుగా తాగునీటి ప్లాంటును ఏర్పాటుచేయాలని గ్రామస్తులు అంబల్ల మల్లేసు, బడ్డ వెంకట్రావు, చోల అప్పలరాజు, దాసరి సీతమ్మ, పి.భాస్కరరావు, పి.అప్పన్న, టి.రాములయ్య, తదితరులు కోరారు. ఇప్పటికే మండలంలో సుమారుగా 18 మంది కిడ్నీ వ్యాధితో మృత్యువాతపడ్డారని వివరించారు. నీటి నుంచి వచ్చే ఈ రకమైన వ్యాధుల నుంచి రక్షణ కల్పించాలని నైగాం మాజీ ఎంపీటీసీ తమికి బలరామస్వామి, బొడ్డపాడు సర్పంచ్ డి.ధనుంజయరావు, మాజీ ఎంపీటీసీ ఎన్.రామమూర్తి, కిడ్నీ బాధితులు గ్రీవెన్సులో కోరారు. కాగా, గ్రీవెన్సు సెల్‌కి ఈ వారం వినతులు వచ్చాయి. ఇందులో జేసీ–2 పి.రజనీకాంతారావు, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ జి.సి.కిషోర్ కుమార్, జెడ్పీ చైర్ సీఈఓ బి.నగేష్, సాక్షర భారతి ఉప సంచాలకులు జి.కృష్ణారావు, వ్యవసాయ శాఖ జేడీ జి.రామారావు, అడిషనల్ డీఎంఅండ్ హెచ్ఓ వై.వెంకటేశ్వరరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినతుల్లో కొన్నింటిని పరిశీలించిగా..

- లావేరు మండలంలోని పెదరావుపల్లి పంచాయతీలోని 13, 14 ఆర్థిక సంఘం నిధులను సర్పంచ్ సొంతానికి వినియోగించుకుంటున్నారని, ఉపాధి పనుల వేతనాల్లోనూ ఆయన అండతో అవినీతి జరుగుతోందని ఆ గ్రామానికి చెందిన ఎం సత్తిబాబు తదితరులు ఫిర్యాదు చేశారు.
- ఎచ్చెర్ల మండలంలోని ధర్మవరం గ్రామంలో సర్వేనెంబర్ 521, 553, 253, 524లో గల సుమారుగా 150 హెక్టార్ల అటవీ భూముల్లో సుమారు 150 మంది దళిత పేద రైతులు 20 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నారని, వాటిని అటవీ శాఖ అధికారులు లాక్కుంటున్నారని.. ఆ భూమిని వ్యవసాయానికి ఇప్పించాలని జైభీం వన సంరక్షణ సమితి సభ్యులు కోరారు.
- బారువ సాంఘిక సంక్షేమ వసతి గృహం అధికారిని మార్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు, దండాసి కుల సంఘం సభ్యులు కోరారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు 17 వినతులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: డయల్ యువర్ కలెక్టర్‌కు 17 వినతులు అందాయి. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్–2 పి. రజనీకాంతారావు నిర్వహించారు. ఇందులో వచ్చిన కొన్ని వినతులు..

- గార మండలం గొర్లెవానిపేట గ్రామం నుంచి బి. ఆదినారాయణ ఫోన్ చేస్తూ 2015–16 సంవత్సరంలో ఇన్‌పుట్ సబ్సిడీ బాండు ఇచ్చారని, అయినా అకౌంటులో డబ్బులు పడలేదని, చర్యలు తీసుకోవాలన్నారు.
- గ్రామంలోని చౌదరి చెరువు ఆక్రమణలకు గురవుతోందని, చర్యలు తీసుకోవాలని నరసన్నపేట మండలం పొత్తడ గ్రామస్తుడు పి.వెంకటేశ్వరరావు కోరారు.
- పాలకొండ మండలం టీడీ పారాపురం గ్రామస్తుడు టి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నీరు–చెట్టు కింద రూ. 3 లక్షలు మంజూరయ్యాయని, కానీ పనులు జరగలేదని తెలిపారు.
- నరసన్నపేట మండలం నుంచి జి. మన్మథరావు ఫోన్ చేస్తూ ఆదర్శ మోడల్ స్కూల్‌లో వార్డెన్ పోస్టుల భర్తీలో అవకతవకలు జరిగాయని, వాటిపై తగు చర్య తీసుకోవాలని కోరారు.
- పోలాకి మండలం సన్యాసిరావులపేట గ్రామం నుంచి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రుణమాఫీ అయినప్పటి నుంచి రెండేళ్లుగా డబ్బులు తన ఖాతాలో పడలేదని వివరించారు.
- సంతకవిటి మండలం జీఎస్ పురం నుండి ఎల్. విశ్వనాథం ఫోన్‌చేస్తూ తమ గ్రామంలో చనిపోయిన 75 మంది పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయని, వాటిని తొలగించాలని కోరారు.
- గార మండలం వాడాడ గ్రామం నుంచి డి. భాస్కరరావు ఫోన్‌చేస్తూ తమ భూమిని వేరే వారి పేరు మీద పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేశారని కోరారు.

ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ జీసీ కిషోర్‌కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ బి. నగేష్, సాక్షర భారత్ ఉప సంచాలకులు జి. కృష్ణారావు, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు జి. రామారావు, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఎం. వెంకటేశ్వర్లు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వై. వెంకటేశ్వరరావు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రహదారులు నిర్మించండి

- గిరిజన దర్బార్‌లో వినతులు



వినతులు స్వీకరిస్తున్న ఐటీడీఏ ఏపీవో

సీతంపేట: ఐటీడీఏ పరిధిలో పలు గ్రామాలకు రహదారులు నిర్మించాలని గిరిజనులు దర్బార్‌లో వినతులు సమర్పించారు. ఐటీడీఏ ఏపీవో కసవయ్య సోమవారం వినతులు స్వీకరించారు. చాకలిగూడ– దేవగిరి రహదారి నిర్మించాలని కడగండి సర్పంచ్ ఎస్.రాము తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వలంటీర్ ఉద్యోగం ఇప్పించాలని చిన్నకోస్తాకు చెందిన కృపా సింధు తెలిపారు. పెద్దమడి కాలనీకి చెందిన సరోజనమ్మ సీఆర్‌టీ ఉద్యోగం ఇప్పించాలని కోరారు. తమ గ్రామానికి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని పాండ్రబాపన్నగూడకు చెందిన ముకుంద కోరారు. జల్లారకు చెందిన హైగ్రీవరావు కిరాణా షాపు పెట్టుకోవడానికి రుణం ఇప్పించాలని విన్నవించారు. సంకిలికి చెందిన జీవన్‌కుమార్ జీవనోపాధి కల్పించాలని కోరారు. తనను పెళ్లి చేసుకుని మోసం చేసిన అప్పారావుపై చర్యలు తీసుకోవాలని కడకెల్ల గ్రామానికి చెందిన రమణమ్మ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి ఎల్.ఆనందరావు, డిప్యూటీ డీఈవో రామ్మోహన్‌రావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ గార రవణమ్మ, ఐడబ్ల్యూఎంపీ ఏపీడీ డోల లక్ష్మి, ఎంపీడీవో రాధాకృష్ణన్, సీడీపీవో నాగరాణి, బాలామణి పాల్గొన్నారు.

ఎస్పీ గ్రీవెన్స్‌కు 14 వినతులు



ఎస్పీకి సమస్య వివరిస్తున్న ఫిర్యాదుదారుడు

శ్రీకాకుళం సిటీ: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎస్పీ గ్రీవెన్స్‌కు 14 వినతులు వచ్చాయి. ఇందులో సివిల్ తగాదాలు–6, కుటుంబ తగాదాలు–2, ఇతర కారణాలతో 6 వినతులు ఉన్నాయి. వీటిని త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మ అధికారులను ఆదేశించారు. అలాగే అడిషనల్ ఎస్పీ ఎస్కే షరీన్ బేగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ కౌన్సెలింగ్‌కు 5 ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో ఒకటి రాజీ చేశారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం అధ్యక్షుడు బరాటం కామేశ్వరరావు, వరప్రసాద్, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

జీవో 2 ప్రకారం ఇళ్లు కేటాయించాలి

- అఖిల భారత క్రైస్తవ సమాఖ్య డిమాండ్

శ్రీకాకుళం అర్బన్: క్రైస్తవులు, ముస్లింలు, సిక్కులు, బుద్ధులు, పారశీకులకు అర్బన్, రూరల్ హౌసింగ్ స్కీంలో జీవో నంబరు 2 ప్రకారం 15శాతం ఇళ్లు కేటాయించాలని అఖిల భారత క్రైస్తవ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి ఎజ్రా డిమాండ్ చేశారు. శ్రీకాకుళంలోని ఏఐసీసీ కార్యాలయంలో సోమవారం సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎజ్రా మాట్లాడుతూ జీవో నంబరు 81 ప్రకారం ప్రధానమంత్రి 15 సూత్రాల ప్రోగ్రాంలో మైనారిటీల సంక్షేమంలో భాగంగా 15శాతం రూరల్ అండ్ అర్బన్ స్కీం కింద ఇళ్లు కేటాయించాలన్నారు. జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలలో అర్బన్ స్కీంలో భాగంగా రాష్ట్రం, కేంద్రం, అందించే హౌసింగ్ స్కీంలో 15శాతం ఇళ్లు మైనారిటీలకు కేటాయించి మిగిలిన 85శాతం ఇతర కమ్యూనిటీలకు కేటాయించాలని జీవోలో ఉందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మైనారిటీలందరూ ఈ హౌసింగ్ స్కీంకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి అబ్రహం, రాష్ట్ర కమిటీ సభ్యుడు జె.సుబ్బారావు, ఏసుపాదం, జి.సంపత్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.పురుషోత్తం, కె.ఆర్.మోహన్‌ప్రసాద్, ఆర్.విజయ్‌కుమార్, జి.అర్జున్, బి.రవీంద్రబాబు, ఆర్‌పి రావు, ఎం.శామ్యూల్ తదితరులు ఉన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలి



ఎస్ఈకి సమ్మె నోటీసు అందజేస్తున్న యూనియన్ ప్రతినిధులు

- యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

శ్రీకాకుళం అర్బన్: ఆంధ్రప్రదేశ్‌లోని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి కార్మిక సంఘాలు సోమవారం సమావేశమయ్యాయి. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి సెప్టెంబరు 30వ తేదీ తర్వాత ఏ రోజు నుంచైనా నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని తీర్మానించాయి. అనంతరం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులంతా సమ్మె నోటీసును విద్యుత్‌శాఖ ఎస్ఈకి ఇచ్చారు. ప్రధానంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమంగా తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. పీస్ రేటు కార్మికులందరికీ కాంట్రాక్ట్ కార్మికులకు వర్తించే ప్రయోజనాలన్నీ అమలు చేయాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, సంస్థలో ఉద్యోగం కల్పించాలని విన్నవించారు. ప్రతి నెలా 1వ తేదీన బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. ఎస్ఈకి వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.గోవిందరావు, యూనియన్ ప్రతినిధులు ఎస్.వెంకటరావు, కెవి కృష్ణారావు, పి.వి.రమణమూర్తి, జి.సుదర్శనరావు, పి.కుమారస్వామి, పి.దేవి వరప్రసాద్, కె.శివ, డి.ఆనంద్, జి.ఏకాశి, ఎ.శ్రీనివాసరావు, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కథానిలయం అధ్యక్షుడికి నేడు అవార్డు అందజేత

శ్రీకాకుళం సిటీ: గిడుగు వెంకటరామూర్తి పంతులు జయంతి (తెలుగుభాషా దినోత్సవం) సందర్భంగా కథానిలయం అధ్యక్షులు, శ్రీకాకుళం సాహితి అధ్యక్షులు డా.బీవీఏ రామారావునాయుడు మంగళవారం అవార్డు అందుకోబోతున్నారు. తెలుగుభాషకు చేసిన సేవకు గాను ఆయన్ను ఎంపిక చేశారు. విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సీఎం ఈ అవార్డు అందజేయనున్నారు. ప్రతి జిల్లా నుంచి ఒకరిని ఎంపిక చేయగా.. జిల్లా నుంచి బీవీఏ రామారావు నాయుడు ఎంపికయ్యారు. శ్రీకాకుళం సాహితీ ద్వారా 30 పుస్తకాలు ప్రచురితమయ్యాయి. కథానిలయంలో 25 వేల కథా, అనుబంధ సాహిత్యం, 25 వేల పత్రికలను పొందుపరిచేందుకు దోహదపడ్డారు. ప్రస్తుతం కథానిలయంలో లక్ష కథానికలు చేరాయి. వీటన్నింటినీ ఇంటర్నెట్‌కు అనుసంధానం చేస్తున్నారు. రామారావు నాయుడుకు అవార్డు రావడంపై జిల్లా సాహిత్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

15 మందికి ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి



పదోన్నతి ఉత్తర్వు అందజేస్తున్న డీఈఓ

శ్రీకాకుళం: జిల్లాలో ఖాళీగా ఉన్న 15 ప్రధానోపాధ్యాయ పోస్టులను పదోన్నతిపై భర్తీ చేశారు. సోమవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తం 20 పోస్టులు ఖాళీగా ఉండగా 20 మందిని కౌన్సెలింగ్‌కు పిలిచారు. వీరిలో ఐదుగురు తమకు అనుకూలమైన స్థానాలు లేవని పదోన్నతి పొందేందుకు నిరాకరించారు. దీంతో మిగిలిన 15 మందికి పదోన్నతులు కల్పించి డీఈఓ ప్రభాకరరావు ఉత్తర్వులు అందజేశారు. ఈ ప్రక్రియలో ఉప విద్యాశాఖాధికారులు సుబ్బారావు, వెంకటరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సానుభూతితో గెలిచారు

- టీడీపీ గెలుపు ప్రజాస్వామ్యవాదులు తలదించుకునేలా ఉంది
- మంత్రులు, ఎమ్మెల్యేలు అధికార దుర్వినియోగం చేశారు
- ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు సిద్ధపడగలరా?
- నంద్యాల ప్రజలకు ఇచ్చిన హామీలైనా అమలు చేయాలి
- వైఎస్సార్ సీపీ రాష్ట్ర హై పవర్ కమిటీ సభ్యుడు తమ్మినేని


మాట్లాడుతున్న తమ్మినేని సీతారాం

శ్రీకాకుళం అర్బన్: నంద్యాలలో టీడీపీ భూమా దంపతుల సానుభూతితో గెలుపొందిందే తప్ప ప్రభుత్వం చేసిన అభివృద్ధి వల్ల కాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర హైపవర్ కమిటీ సభ్యుడు తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీకాకుళంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన నంద్యాల ఉప ఎన్నిక ఫలితం చూస్తే ప్రజాస్వామ్యవాదులంతా సిగ్గుతో తలదించుకుంటారని దుయ్యబట్టారు. మేధావులు, రాజకీయ నాయకులు, పరిశీలకులు ఈ ఎన్నికలను పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. నంద్యాలలో మొత్తం 2లక్షల 14వేల ఓటర్లు ఉంటే ఓటర్ల సంఖ్యకు సరిపడా టీడీపీ మంత్రులను, నాయకులను, కార్యకర్తలను, అధికార యంత్రాంగాన్ని నంద్యాలలోకి దించారని తెలిపారు. సీఎం చంద్రబాబుతో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉండి నానాపాట్లు పడి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. చంద్రబాబు బావమరిది, సినీ నటుడు బాలకృష్ణే స్వయంగా డబ్బులు పంపిణీ చేస్తూ మీడియాకు అడ్డంగా దొరికిపోయారన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా అధికార పార్టీ వ్యవహరించిందని ధ్వజమెత్తారు. టీడీపీ చేసిన అభివృద్ధి వల్లనే గెలిచామని చంద్రబాబు, ఆ పార్టీ నాయకులు చెప్పగలరా అని ప్రశ్నించారు. అలా అయితే వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి వెళ్లిన 21మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు సిద్ధపడగలరా అని సవాల్ విసిరారు. గతంలో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపిన ఎమ్మెల్యేలతో పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహనరెడ్డి రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లి గెలిపించుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకున్నారని గుర్తు చేశారు. బాబుకు ఆ ధైర్యం ఉందా అని అడిగారు. మొత్తం సచివాలయాన్ని, అధికారులను, పోలీసులతో సహా మొత్తం యంత్రాంగాన్ని రప్పించి అడ్డదారులు తొక్కి, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి అనైతికంగా గెలిచారని దుయ్యబట్టారు. నంద్యాలలో గెలుపు కోసం అధికార టీడీపీ సుమారు రూ.200 కోట్లు ఖర్చు చేసిందని, ఇదీ ఒక గెలుపేనా అని అన్నారు. టీడీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ వైఎస్సార్ సీపీ అభ్యర్థి శిల్పా మోహనరెడ్డికి సంబంధించిన శిల్పా బ్యాంకును, శిల్పా సూపర్‌మార్కెట్‌ను మూసివేయించారని, ఎన్నికల సమయంలో ఇంటికి వచ్చిన పోలింగ్ బూత్ ఏజెంట్లను కూడా రానీయకుండా అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. ఎన్నిక తర్వాత శిల్పా చక్రపాణిరెడ్డిపై టీడీపీ రౌడీషీటర్ మధు కత్తులతో, తుపాకీలతో దాడి చేసేందుకు స్వైర విహారం చేశారని, అయినప్పటికీ అతడిని అరెస్ట్ చేయకపోవడం శోచనీయమన్నారు. 2019 ఎన్నికలకు నంద్యాల ఎన్నికల మాదిరిగానే టీడీపీ ప్రభుత్వం ఖర్చు చేస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు ఎలాగూ అమలు చేయరని, కనీసం నంద్యాల ప్రజలకు ఇచ్చిన హామీలైనా అమలు చేసి బాబు తన మాట నిలబెట్టుకోవాలన్నారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శిమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక రాక్షసత్వానికి పరాకాష్ట అని అన్నారు. రాష్ట్రంలో టీడీపీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, రాజధాని అమరావతి అంటూ అక్కడే ప్రజాధనాన్ని దుర్వినియోగానికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. కనీవినీ ఎరుగని రీతిలో డబ్బును వెదజల్లి అధికార పార్టీ గెలుపొందిందని, ఇది గెలుపే కాదన్నారు.

సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి ఎన్ని ధనుంజయ్, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పొందల విశ్వేశ్వరరావు, పార్టీ మీడియాసెల్ జిల్లా కన్వీనర్ మండవిల్లి రవి, పార్టీ నేతలు కోరాడ రమేష్, తంగుడు నాగేశ్వరరావు, పొన్నాడ రుషి, ఎంవీ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

అధికార దుర్వినియోగంతోనే గెలుపు

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి

శ్రీకాకుళం అర్బన్: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం గెలుపును స్వాగతిస్తున్నామని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు అమరావతిని వీడి నెల రోజులుగా నంద్యాలలో నివాసముండి ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి ధ్వజమెత్తారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నంద్యాల ఓటర్లను ప్రలోభాలకు చేయడానికి సమాయత్తమై మంత్రులు, ఎమ్మెల్యేలు అక్కడ తిష్ఠ వేశారని పేర్కొన్నారు. పోలీస్ వ్యవస్థను రాజకీయాలకు పూర్తిగా వినియోగించి ప్రజల్లో భయభ్రాంతులు కల్పించారని తెలిపారు. అధికార దుర్వినియోగం మితిమీరిపోయిందని, నియోజకవర్గంలో అన్ని కుటుంబాలకు ఇంటింటి సర్వే చేసి పోలీసు వ్యవస్థను ఉపయోగించుకొని భయం నెలగొల్పారని తెలిపారు. పట్ట పగలు నడిరోడ్డుపై మధు లాంటి రౌడీ షీటర్లు కత్తులు, తుపాకీలతో వీర విహారం చేసి ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసినా పోలీసులు వారిపై చర్యలు చేపట్టకుండా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేశారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓ టర్లను ఇళ్లు, పింఛన్లు ఇవ్వబోమని ఆందోళనకు గురిచేశారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఆ పార్టీ నాయకులే చెప్పుకుంటున్నారని తెలిపారు.

9 మందిని కాపాడిన అగ్నిమాపక శాఖ


లంకలో చిక్కుకున్న 9 మందిని కాపాడిన అగ్నిమాపకశాఖ అధికారులు

శ్రీకాకుళం సిటీ, ఎచ్చెర్ల క్యాంపస్: నాగావళి నదీ తీరంలో చిక్కుకున్న తొమ్మిది మందిని అగ్నిమాపకశాఖ అధికారులు సోమవారం రక్షించారు. సోమవారం నాగా వళి నదీ తీరంలో వరద నీటి ఉద్ధృతి ఒక్కసారిగా ఎక్కువ కావడంతో శ్రీకాకుళం రూరల్ మండలం, ఎచ్చెర్ల మండలం, తెప్పరేవు గ్రామాలకు చెందిన తొమ్మిది మంది కలెక్టర్ బంగ్లాదరి లంక తెప్పరేవులో చిక్కుకున్నారు. పశువుల మేత కోసం వీరంతా శ్రీకాకుళం కంపోస్టు కాలనీ నుంచి లంకకు పశువులను మేతకు తీసుకువెళ్తూ ఉంటారు. నీటి ఉద్ధృతి పెరగడంతో చేసేది లేక అక్కడే ఉండిపోయే పరిస్థితి ఏర్పడింది. సమాచారం అందుకున్న జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి సీహెచ్ కృపావరం అగ్నిమాపకశాఖ సిబ్బందిని అప్రమత్తం చేశారు. అసిస్టెంట్ డిప్యూటీ ఫైర్ అధికారి బిజేడీఎస్ ప్రశాంత్‌కుమార్, ఎస్ఎఫ్‌వో కె.శ్రీనుబాబు ఆధ్వర్యంలో అగ్ని మాపకశాఖ సిబ్బందితో కలెక్టర్ బంగ్లాసమీపంలో ఉన్న లంక వద్ద చిక్కుకున్న గుర్రం ఎర్రయ్య, పి.జగదీష్, కోరాడ అప్పయ్య, మెండ జగదీష్, అల్లు తులసీరావు, గొల్లంగి మల్లేషు, గొల్లంగి అప్పారావు, గొల్లంగి దాలి వాడు, కొయ్యాన మల్లేషులను రక్షించారు. సోమవారం సాయంత్రం సురక్షిత ప్రాంతాలకు చేరవేయడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు.

చిన్నహంసలో విషాద ఛాయలు

మెళియాపుట్టి: మండలంలో చిన్నహంస గ్రామంలో సోమవారం విషాధ ఛాయలు అలముకొన్నాయి. గ్రామానికి చెందిన వలస కూలి నక్క సంజీవి(22) మృతదేహం సోమవారం గ్రామానికి చేరడంతో తల్లిదండ్రులు లక్ష్మీనారాయణ, హరిమ్మ, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. సంజీవి కొన్నాళ్లుగా కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో ఓ కంపెనీలో పని చేస్తున్నాడు. హైదరాబాద్‌లో ఉన్న తన భార్యను తీసుకు వస్తానని వెళ్లిన సంజీవి.. తాడిపత్రిలో తన స్నేహితుడి ఇంటికి వెళ్లి ఆ తర్వాత తాడిపత్రికి కొంత దూరంలోని తోటలో ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు పోస్టు మార్టం నిర్వహించి అతని వద్ద ఉన్న గుర్తింపు కార్డు ఆధారంగా చిన్న హంసలోని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య ధనలక్ష్మి, ఐదేళ్ల కుమారుడు ఉన్నారు.

‘ప్రపంచానికే మార్గనిర్దేశం’

శిమ్మపేట(గార): భారతదేశం ప్రపంచానికే మార్గ నిర్దేశం చేస్తుందని తపోవన పీఠాధిపతి, పరమేశ్వరానంద గిరి స్వామీజీ అన్నారు. శిమ్మపేటలోని శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద వినాయక నవరాత్రులు పురస్కరించుకొని ఆధ్యాత్మిక ప్రవచనములు జరిగాయి. స్వామీజీ మాట్లాడుతూ తల్లిదండ్రులను పూజిస్తే కీర్తి, ఐశ్వర్యం వస్తుందన్నారు. ఇదే వినాయక చరిత్ర రహస్యమన్నారు. నవరాత్రుల్లో అసభ్యకర ప్రవర్తనలతో గ్రామాలు కలుషితమవుతున్నాయన్నారు. సమావేశంలో జగదానంద స్వామీజీ, సర్పంచ్ అంబటి అంబిక, బృంద తదితరులు పాల్గొన్నారు.

అది ప్రలోభాల గెలుపు

- రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కంబాల జోగులు

రాజాం : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి గెలిచిందని రాజాం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. కేవలం ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి గెలుపును సాధించుకున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా ఎక్కడ ఉప ఎన్నికలు జరిగినా 85 శాతం అధికార పార్టీ గెలుస్తుందని తెలిపారు. 2009–2014 మధ్య పలు పర్యాయాలు ఉప ఎన్నికలు జరిగిన సందర్భాల్లో అన్ని చోట్లా టీడీపీ ఘోర పరాజయం చవి చూసిందని, చాలా చోట్ల డిపాజిట్లు కూడా రాలేదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఒక్క ఇళ్లు కూడా కేటాయించని టీడీపీ నంద్యాలలో 17 వేల ఇళ్లు కేటాయించిందన్నారు. రోడ్ల విస్తరణలో నష్టపరిహారం ఇస్తామని చెప్పి మభ్యపెట్టడంతోపాటు ఓటు వేయకుంటే పెన్షన్ కట్ చేస్తామని 30 వేల మందిని బెదిరించారని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలు చేయడంతోపాటు దౌర్జన్యం, దోపిడీ ప్రదర్శించారని పేర్కొన్నారు. మభ్యపెట్టే ప్రయత్నాలు ఒకటి రెండు సార్లు మాత్రమే ఫలితాలను ఇస్తాయని, భవిష్యత్‌లో తీవ్ర ప్రజా వ్యతిరేకతను టీడీపీ ప్రభుత్వం చవిచూడనుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జెడ్పీటీసీ సభ్యులు టంకాల పాపినాయుడు, రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, యూత్ కన్వీనర్ వంజరాపు విజయ్‌కుమార్, వంగర మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, అంతకాపల్లి సర్పంచ్ ప్రతినిధి వాకముళ్ల చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి అరెస్టులు అప్రజాస్వామికం


మాట్లాడుతున్న రొక్కం సూర్యప్రకాశరావు

శ్రీకాకుళం అర్బన్: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను అర్ధరాత్రి అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్‌లో పెట్టడం అప్రజాస్వామికమని జిల్లా తెలగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రొక్కం సూర్యప్రకాశరావు మండిపడ్డారు. శ్రీకాకుళం నగరంలోని తన నివాస గృహంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రోడ్డు మీద కత్తి పట్టుకొని తిరుగుతున్న రౌడీషీటర్లను వదిలేసి, శాంతియుతంగా పాదయాత్ర చేస్తామంటున్న ముద్రగడను నెలరోజులుగా గృహనిర్బంధంలో ఉంచడం సరికాదన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడం చేతకాక ఉద్యమాలను అణచివేయడం సరికాదన్నారు. బాబు తీరును కాపు ప్రజలంతా పరిశీలిస్తున్నారని, ఆయనకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ముద్రగడ కులాలను రెచ్చగొడుతున్నారని పదే పదే అంటున్న చంద్రబాబు మొన్న నంద్యాల, నిన్న కాకినాడలో కుల సంఘాలతో ఎందుకు సమావేశాలు ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. చంద్రబాబు, ఆయన కుమారుడు విహార యాత్రలకు విదేశాలకు వెళ్లవచ్చు గానీ, ఎవరైనా చనిపోతే పరామర్శించేందుకు ముద్రగడకు అనుమతులు, ఆంక్షలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో బసవా హరినారాయణ, శవ్వాన వెంకటేశ్వరరావు, కొత్తపల్లి నారాయణరావు, ఈశ్వరరావు, శిరి గిరి వరదరాజు, రొక్కం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బారువ రైల్వే స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిపివేత


బారువ రైల్వేస్టేషన్‌లో నిలిచి పోయిన కోణార్క్ ఎక్స్‌ప్రెస్

సోంపేట: బారువ రైల్వే స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ సోమవారం సాయంత్రం 6.50 నుంచి 8.30 వరకు నిలిచిపోయింది. అదే లైన్‌లో ముందుగా వెళ్లిన గూడ్స్ ట్రైన్ ఇంజిన్‌లో సాంకేతిక లోపాలు తలెత్తడంతో బారువ – మందస స్టేషన్ల మధ్యలో అది నిలిచిపోయింది. దీంతో కోణార్క్‌ను స్టేషన్‌లో రెండు గంటల పాటు నిలిపివేయాల్సి వచ్చింది. సుమారు 2 గంటలు తర్వాత లైన్ క్లియర్ కావడంతో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ 8.30 నిమిషాలకు బయల్దేరి వెళ్లింది.



సెల్ఫీ గణేశా...

మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మట్టి గణపతికి జేజేలు పలుకుదాం. మరి మీరూ మట్టిగణపతినే పూజిస్తున్నారా.. మీ వీధిలోగానీ... మీ ఇంట్లోగానీ మట్టి విగ్రహంతో సెల్ఫీతీసి 77 2994 2992 నంబర్‌కు వాట్సాప్‌లో పంపండి. మంచిగా ఉన్నవాటిని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా... ఫోన్ నంబర్ మరచిపోకండేం...

మట్టి మేలు తలపెట్టవోయ్



బి.సుధీర్‌కుమార్, పెదపాడు



సీహెచ్ వెంకటరావు, ఏఎస్ఎన్ కాలనీ



ఎస్.దుర్గాప్రసాద్, బాకర్‌సాహెబ్‌పేట



విశ్వేశ్వరరావు, టౌన్‌హాల్ రోడ్డు



టి. మురళి, గుడివీధి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గార: మండలంలోని వమరవల్లి కూడలి సమీపంలోని మలుపు వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు అందించిన వివరాల ప్రకారం... వమరవల్లి పంచాయతీ గొర్లెవానిపేట గ్రామానికి చెందిన గొర్లె రామారావు, బచ్చు రంగారావు ఒక బైక్‌పై తమ స్వగ్రామం నుంచి గార వైపు వస్తుండగా అతి వేగంతో మలుపు వద్ద రోడ్డు పక్కనున్న చెట్టును బలంగా ఢీకొట్టారు. దీంతో బైక్ నడుపుతున్న బచ్చు రంగారావుకు గాయాలవ్వగా, వెనుక వైపు ఉన్న గొర్లె రామారావు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు స్పందించి 108 వాహనంలో వీరిని జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతానికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బలివాడ గణేష్ తెలిపారు.



ప్రమాదానికి గురైన బైక్

జిల్లా జైలు పరిశీలన



ఖైదీలతో మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్యామలాదేవి

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా జైలును సోమవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా అక్కడ వసతులు, రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ జైలులో 68 మంది రిమాండ్, శిక్ష పడిన ఖైదీలు ఉన్నారు. వారితో ఆమె మాట్లాడారు. ఆహారం వసతుల గురించి ఆరా తీశారు. అన్నీ సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. జైలులో బారికేడ్లు, వసతులను పరిశీలించారు. జైలులో రిమాండ్‌లో ఉన్న ఖైదీలు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు.

ఖర్చులపై సమీక్ష

పాతశ్రీకాకుళం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సోషల్ ఆడిట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం చేపట్టిన పనులు, ఖర్చు చేసిన నిధులపై ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు సమీక్షించారు. ఏప్రిల్ 2016 నుంచి మార్చి 2017వరకూ చేపట్టిన ఖర్చులను వివరించారు. ఇందులో వేజ్ పేమెంట్ (ఎన్ఆర్ఈజీఎస్) పనుల కింద రూ.8కోట్ల 20లక్షలు, మెటీరియల్ కింద ఒక కోటి రూ.80లక్షలు వెచ్చించినట్లు ఏపీఓ పార్వతి వెల్లడించారు.

నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

శ్రీకాకుళం సిటీ: నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా బలగ జంక్షన్‌లో బాలభాను విద్యాలయంలో జిల్లా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చేతుల పరిశుభ్రత, పచ్చదనం, ఆరోగ్యం తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, హెచ్ఎం పి.సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

శ్రీకాకుళం సిటీ:

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్థానిక విశాఖ-బి కాలనీలోని షిర్డీసాయి ఆలయంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మెహర్ నృత్యనికేతన్ ఆధ్వర్యంలో చిన్నారుల కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనలు జరిగాయి. కార్యక్రమంలో దేవాదాయశాఖ ఏసీ వి.శ్యామలాదేవి, నృత్యదర్శకురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల ప్రదర్శనలపై సంతోషం వ్యక్తం చేశారు.



ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

వైభవంగా గణనాథునికి పూజలు

శ్రీకాకుళం సిటీ: నగరంలో వినాయకచవితి మహోత్సవాల్లో భాగంగా సోమవారం అన్ని మండపాలు, దేవాలయాల్లో అర్చక బృందం విశేష పూజలను నిర్వహించారు. ఏపీహెచ్‌బీ కాలనీలో రాధాకృష్ణనగర్ వీధిలో స్థానిక యువత ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని శ్రీకాకుళం డీఎస్పీ కె. భార్గవరావునాయుడు సోమవారం సాయంత్రం దర్శించుకున్నారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎంవీ పద్మావతి స్వామి వారిని దర్శించుకుని కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాధాకృష్ణానగర్ యూత్ సభ్యులు రాజమహంతి భానుచందర్, కూన చంద్రశేఖర్, జి. శేఖర్, ఎం. నాని, కృష్ణకాంత్, హరిబాబు, పద్మావతిలు పాల్గొన్నారు. ఇతర ఆలయాల్లోనూ పూజలు జరిగాయి.



విజయ గణపతిని దర్శించుకున్న డీఎస్పీ



501 ప్రమిదలతో శివలింగం ఏర్పాటు చేసిన దృశ్యం

ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం

గార: మండలంలోని ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తామని వెలుగు ఏపీఎం శ్రీధర్ అన్నారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా కడియం నుంచి కొబ్బరి, మామిడి మొక్కలును తీసుకువచ్చారు. మండలంలోని ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న 58 మంది రైతులకు 360 ఎకరాల్లో సాగు చేసేందుకు గాను మొక్కలు అందిస్తున్నామన్నారు. వీటిలో కొబ్బరి 2635, మామిడి 420 మొక్కలు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. కావాల్సిన రైతులు పూర్తి వివరాలతో వెలుగు కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న వెలుగు ఏపీఓ శ్రీధర్

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
   1) ఎరుపు 2) నలుపు
   3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
   1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
   2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
   3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
   4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
   1) క్రిట్రాన్ 2) MOSFET
   3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
   1) సిలికాన్ 2) కార్బన్
   3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
   1) ఇనుము 2) కార్బన్
   3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
   1) అతినీలలోహిత కిరణాలు
   2) మైక్రో తరంగాలు
   3) పరారుణ వికిరణం
   4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
   1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
   3) పాలి వినైల్ క్లోరైడ్
   4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
   1) పొటాషియం క్లోరైడ్
   2) సెల్యూలోజ్ నైట్రేట్
   3) పొటాషియం నైట్రేట్
   4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
   1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
   2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
   3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
   4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
   1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
   1) బెర్నౌలీ సిద్ధాతం
   2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
   3) పాస్కల్ సూత్రం
   4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
   1) మైక్రో తరంగాలు
   2) పరారుణ తరంగాలు
   3) శబ్ద తరంగాలు
   4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
   1) అనునాద శబ్దం
   2) సంపోషక వ్యతికరణం
   3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
   4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
   1) ఎరుపు 2) తెలుపు
   3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
   1) అనుదైర్ఘ్య తరంగాలు
   2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
   4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు



Real Numbers

Euclid's Divisadfion Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \leq r \leq b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since $o \leq r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$
$= (9p^2 + 12p + 3) + 1$
$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number *x*, we factorize it as $x = p_1 p_2 ... p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$
$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$
$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar

Subject Expert

IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్యైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ఆటెరుగని బాల్యం!

గత ఒలింపిక్స్‌లో భారత్ క్రీడాకారుల ప్రతిభ చూసి అందరూ బాధ పడిపోయారు. చివరి వరకూ పతకం రాక పోయే సరికి ఆవేదన చెందారు. సింధూ, సాక్షి చలవతో భారత్ పతకాల జాబితాలో చేరిందని సంబరపడ్డారు. సంతోషంతో చిందులు వేశారు. అయితే 120 కోట్ల మంది జనాభా ఉన్న మన దేశానికి కేవలం రెండు పతకాలే రావడంపై సర్వత్రా ఆవేదన, అసంతృప్తి వ్యక్తమైంది. క్రీడల్లో ఎందుకిలా తేలిపోయామనే కలత ప్రతీ మదిని కలచి వేసింది. పతకాలు రాకపోవడానికి, ప్రతిభ వెలుగులోకి రాలేక పోవడానికి కారణాలను మాత్రం పాలకులు అన్వేషించడం లేదు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లాలో క్రీడా పరిస్థితిని పరిశీలిద్దాం.


రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన ఈదుపురం పాఠశాల విద్యార్థులు(ఫైల్ ఫొటో)


ఇరుకు మైదానాల్లో ఇంకెన్ని రోజులు ఈ ఆటలు

- సర్కారు బడుల్లో ఆటస్థలాలు కరువు
- ప్రైవేటు పాఠశాలల్లో కానరాని ఆటల ముచ్చట
- శారీరక ఉల్లాసానికి దూరమవుతున్న విద్యార్థులు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

ఇచ్ఛాపురం రూరల్/పాలకొండ రూరల్:

ప్రభుత్వ బడులకు నిధుల కొరత వేధిస్తుంటే..ప్రైవేటు స్కూళ్లకు మైదానాలు కరువయ్యాయి. స్వాతంత్ర్య వేడుకలు, గణతంత్ర దినోత్సవాల్లో విద్యార్థులకు ఆటలు ఆడిపించాలి. కానీ జిల్లాలో ఏ కొద్ది పాఠశాలల్లో తప్పిస్తే ఎక్కడా ఆ దాఖలాల్లేవు. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో క్రీడాపోటీలకు ఇస్తున్న ప్రాధాన్యమేమిటో, అధికారుల నిర్లక్ష్యం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో 353 ఉన్నత, 414 ప్రాథమికోన్నత, 2.090 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో సుమారు 2 లక్షల 30 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీటితోపాటు మండలానికో ఇరవైకి తక్కువ కాకుండా ప్రైవేటు పాఠశాలలు న్నాయి. వీరిలో కొందరు క్రీడల్లో రాణిస్తున్నా తగిన ప్రోత్సాహం లభించడంలేదు. జిల్లాలో వ్యాయోమాధ్యాయుల కొరత వేధిస్తోంది.

క్రీడలకు సమయం కరువు

విద్యార్థులకు క్రీడల కోసం కేటాయించే సమయం తగ్గిపోతోంది. చాలా ప్రైవేటు పాఠశాలల్లో అసలు క్రీడల మాటేలేదు. ప్రభుత్వ బడుల్లో నిత్యం ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, బాల్‌బ్యాడ్మింటిన్, త్రో బాల్‌తో పాటు అథ్లెటిక్స్ విభాగంలో రన్నింగ్, హైజంప్ నేర్పించాల్సి ఉంటాయి. వీటిలో ఏ ఒక్క క్రీడలో విద్యార్థులు రాణించినా మంచి భవిష్యత్తు ఉంటుంది. అయితే ఉన్నత పాఠశాలల్లో ఒక్కో తరగతికి వారానికి కేవలం మూడు పిరియడ్లను మాత్రమే క్రీడలకు కేటాయిస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో వారికి క్రీడలకు సమయమే ఇవ్వడం లేదు.

ప్రైవేటు బడుల్లో మరీ ఘోరం!

నిబంధనల ప్రకారం కార్పొరేట్ పాఠశాలలకు తప్పనిసరిగా క్రీడా మైదానాలు ఉండాలి. కానీ ఇప్పటికే ఉన్న, కొత్తగా పుట్టుకొస్తున్న ప్రైవేటు బడులకు మైదానాలే లేవు. అధికారులు సైతం ఇవన్నీ చూసీ చూడనట్లు వదిలేస్తున్నారన్నే విమర్శలు వినిపిస్తున్నాయి.

మట్టిలో దాగిన క్రీడా మాణిక్యాలు

శారీరక, మనసిక ఉల్లాసానికి తోడ్పడేవి క్రీడలే. అలాంటి వాటిపై నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి. ఫలితంగా ఎంతో మందిలో దాగి ఉన్న ప్రతిభ భాహ్య ప్రపంచానికి తెలియడంలేదు. మౌలిక వసతులు, ప్రోత్సాహం లేక ఎందరో క్రీడాకారులు మరుగున పడిపోతున్నారు.


చెరువును తలపిస్తున్న బిర్లంగి ప్రభుత్వ ఉన్న పాఠశాల క్రీడా మైదానం

క్రీడా పరికరాల కొరత

చాలా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా పరికరాల జాడేలేదు. వ్యాయామ ఉపాధ్యాయుడు లేక పోవడంతో తాత్కాలిక బోధకుల్ని నియమించుకున్నారు. కొందరు ఉత్సాహంతో విద్యార్థులకు క్రీడాంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు సిద్ధపడుతున్నా, వారికి సర్వేలు, ఇతరత్రా కార్యకలాపాలకు విద్యాశాఖ కేటాయిస్తుండటంతో వారు సైతం చేతులెత్తేస్తున్నారు. ప్రధానంగా క్రీడా పరికరాల కొరతతో ఏమీ చేయలేని పరిస్థితి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు క్రీడల అభివృద్ధికి, పరికరాల కొనుగోలుకు ఏటా రూ.15 వేలు నిధులు కేటాయించే వారు. ఆ నిధులకు సైతం ప్రస్తుత ప్రభుత్వం మంగళం పాడేసింది.

శిక్షణ ఇచ్చేవారే లేరు



సీనియర్ క్రీడాకారుల వద్ద తర్ఫీదు పొంది జాతీయ స్థాయి క్రీడాలకు ఎంపిక అయ్యాను. ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులకు జిల్లాలో కొదవ లేదు. శిక్షణ ఇచ్చే వారు కళాశాలల్లో లేక కీలక దశలో.. మధ్యలోనే క్రీడల నుంచి విరమించుకుంటున్నాం. ప్రభుత్వాలు స్పందించాలి. క్రీడలకు పెద్దపీట వేయాలి.

– జి.జగదీష్ సాయి,
నేషనల్ కబడ్డీ క్రీడాకారుడు, పాలకొండ

ప్రోత్సాహం కరువైంది



దేశంలో ఎంతో మంది క్రీడాకారులున్నారు. సరైన ప్రోత్సాహం లేకపోవడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు వల్ల వారి ప్రతిభ మరుగున పడిపోయింది. కేవలం పదో తరగతి వరకు మాత్రమే క్రీడలపై దృష్టి సారిస్తుండటంతో ఉన్నత తరగతుల్లో క్రీడాకారులు రాణించలేక పోతున్నారు. ప్రభుత్వం స్పందించి ప్రతిభ ఉన్న వాళ్లందరినీ ప్రోత్సాహించి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి.

– గంతి దివ్య, ఖోఖో క్రీడాకారిణి

క్రీడారంగానికి బడ్జెట్ కేటాయించాలి



ధ్యాన్‌చంద్ లాంటి వాళ్లు దేశానికి స్ఫూర్తినిచ్చారు. ఆయనను చూసి ఎంతో మంది క్రీడల వైపు మళ్లారు. దేశానికి పతకాలు తీసుకువచ్చారు. కానీ, ప్రభుత్వాలు క్రీడలను నిర్లక్ష్యం చేశాయి. అందుకే 120 కోట్ల మంది జనాభా ఉన్న భారత్‌కు పతకాలు మాత్రం రావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మారాలి. క్రీడారంగానికి పెద్దపీట వేయాలి. అధిక బడ్జెట కేటాయించాలి. క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలి. పాఠశాల స్థాయిలోనే క్రీడలను ప్రోత్సాహించాలి.

– కొయ్య పద్మనాభంరెడ్డి,
జిల్లా వ్యాయోమాపాధ్యాయ కార్యదర్శి

నేడు జాతీయ క్రీడోత్సవ ర్యాలీ

శ్రీకాకుళం న్యూకాలనీ: జాతీయ క్రీడల దినోత్సవం సదర్భంగా శ్రీకాకుళం నగరంలో జాతీయ క్రీడోత్సవ ర్యాలీ నిర్వహణకు జిల్లా క్రీడలశాఖ ఏర్పాట్లు చేసింది. మంగళవారం ఉదయం 7 గంటలకు ప్రారంభంకానున్న ఈ ర్యాలీ నగరంలోని పాతబస్టాండ్ వద్దగల శ్రీ పొట్టి శ్రీరాములు జంక్షన్ వద్ద ప్రారంభంకానుంది. అక్కడ నుంచి కళింగ రోడ్, వైఎస్ఆర్ సర్కిల్, పాలకొండ రోడ్, డే అండ్ నైట్ జంకషన్ మీదుగా కోడిరామ్మూర్తి స్టేడియం వద్దకు చేరుకుంటుంది. ర్యాలీలో శ్రీకాకుళం ఎంపీ, ఎమ్మెల్యేతోపాటు కలెక్టర్, ఎస్పీ, జేసీ, ఒలింపిక్ సంఘ ప్రతినిధులు పాల్గొంటారు. ర్యాలీని విజయవంతం చేయాలని డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్‌కుమార్ పిలుపునిచ్చారు.

పడవ ప్రయాణం

వంగర: సువర్ణముఖి, వేగావతి,నాగావళి నదుల్లో నీటి ప్రవాహం భారీగా పెరిగింది. దీంతో కొండచాకరాపల్లి, వీవీఆర్‌పేట, తలగాం, శివ్వాం గ్రామాల వద్ద నదుల్లో పడవ ప్రయాణం ద్వారా ప్రజలు రాకపోకలు సాగించారు. సువర్ణముఖి నదిలో సోమవారం ఉదయం ఆరు గంటల సమయానికి 16 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ప్రవహించింది. దీంతో కొండచాకరాపల్లి వద్ద ప్రమాదకరంగా పడవ ప్రయాణం చేశారు.


భారీ నీటి ప్రవాహంలో పడవ నడుపుతున్న దృశ్యం

వ్యాయామ ఉపాధ్యాయులు ఆల్‌రౌండర్లు

- జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్
- పీడీ, పీఈటీల మూడు రోజుల సెమినార్ కం వర్క్‌షాప్ ప్రారంభం
- జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల పీఈటీలు హాజరు
- ఎస్‌జీఎఫ్ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయింపునకు ఎంపీ హామీ


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ధర్మాన కృష్ణదాస్, పక్కన డీఈఓ, డీఎస్‌డీఓ తదితరులు


మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం న్యూకాలనీ: పాఠశాలల్లో ఉపాధ్యాయులు వారి సబ్జెక్టుకే పరిమితమైతే వ్యాయామోపాధ్యాయులు మాత్రం ఆల్‌రౌండర్లగా వ్యవహరిస్తు ప్రధాన భూమిక పోషిస్తున్నారని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జిల్లా విద్యాశాఖ సౌజన్యంతో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఏర్పాటు చేసిన మూడు రోజుల సదస్సును సోమవారం ఆయన ప్రారంభించారు.. ఈ సందరన్భంగా దాసన్న మాట్లాడుతూ పాఠశాలల్లో పీఈటీల పాత్ర కీలకమైందన్నారు. ప్రపంచ బ్యాడ్మిం టన్ చాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు సాధించిన షట్లర్లు సింధూ, సైనాలను కృష్ణదాస్ ప్రత్యేకంగా అభినందించారు.

పీఈటీలే లైజన్ ఆఫీసర్లు: డీఈఓ

జిల్లా విద్యాశాఖాధికారి ఎ.ప్రభాకరరావు మాట్లాడుతూ క్రీడలు మనిషి శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. ప్రధానోపాధ్యాయునికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పీఈటీలు లైజన్ ఆఫీసర్లుగా వ్యవహరించాలన్నారు. పాఠశాలలు అభివృద్ధి జరగాలంటే వ్యాయామ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలన్నారు.

క్రీడా ఎమ్మెల్సీ కోసం పాటుపడాలి: డీఎస్‌డీఓ

జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పట్టుభద్రుల ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉన్నారని .. అలాగే క్రీడా ఎమ్మెల్సీల ఏర్పాటు గుర్తింపునకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఎన్ఆర్ఈజీఎస్ అనుసంధానం ద్వారా పాఠశాలల క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వ్యాయామ విద్యలో పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా పొందిన శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల పీడీ పి.సుజాతను కృష్ణదాస్, డీఈవో ప్రభాకరరావు సత్కరించారు. జిల్లా ఒలిం పిక్ అసోసియేషన ప్రధాన కార్యదర్శి పి.సుందరరావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు ఎం.వి. రమణ, ప్రధాన కార్యదర్శి ఎం.సాంబమూర్తి, వై.పోలి నాయుడు, కె.రాజారావు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో వై.శేఖర్‌బాబు, తవిటయ్య, కె.హరిబాబు, ఆర్సీ రెడ్డి, చల్లా జగదీష్, ఆనంద్‌కిరణ్, శ్రీనివాసరావు, వెంకటరమణ, తిరుపతిరావు, వాసుదేవాచారి, నారాయణరావు, అజయ్, సునీత, సుశీల పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు: ఎంపీ

పీఈటీ సంఘ అభ్యున్నతికి, క్రీడాకారుల సమస్యల పరిష్కరానికి తొలి మెట్టుగా భావించి తన వంతు సాయంగా జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ భవనం నిర్మాణానికి రూ.10 లక్షల నిధులను కేటాయిస్తున్నట్లు శ్రీకాకుళం ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. సెమినార్‌కు సోమవారం సాయంత్రం ఎంపీ హాజరై ప్రసంగిస్తు.. మహిళా కళాశాల దరిలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల సమీపంలో భవన నిర్మాణానికి తన ఎంపీ ల్యాండ్స్ నుంచి ఈ నిధులను మంజూరు చేయనున్నట్టు హామీ ఇచ్చారు.

శ్రీకాకుళం । మంగళవారం । ఆగస్టు । 29 । 2017 సాక్షి

వరద భయం

15 గ్రామాలకు రాకపోకలు బంద్



విద్యార్థులను వరద నీటి నుంచి దాటిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస మండలం కేదారిపురం పంచాయతీ కంబిరిగాం గ్రామం వద్ద గల వంతెనకు వరద నీరు ముంచెత్తింది. ఆదివారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేని వర్షాలకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. పలాస పట్టణం నుంచి పెదంచల వెళ్లే ఆర్అండ్బీ రహదారిలో సుమారు 15 గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయి. పరిసర ప్రాంతాలతో పాటు ఒడిశా, మహేంద్రగిరులపై కురిసిన వర్షానికి ఒక్కసారిగా వరదనీరు వచ్చి చేరడంతో వరి పొలాలన్నీ నీటమునిగాయి. 24 గంటలుగా ప్రవహిస్తున్న వరద నీరు తగ్గకపోవడంతో ప్రజలంతా తమ గ్రామాలకే పరిమితమయ్యారు.

ఇళ్లలోకి వర్షపు నీరు



వర్షపు నీటిని తోడుతున్న గ్రామస్తురాలు

సారవకోట: మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నౌతళ గ్రామంలోని పలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి సమీపంలో ఉన్న పొగడవెల్లి గెడ్డ, పెద్దగెడ్డలలో నీరు ఉద్ధృతంగా ప్రవహించడం, కొండ వాగుల నుంచి నీరు ఒక్కసారిగా రావడంతో ఇళ్లల్లోకి నీరు చేరింది. ఇప్పటికే ఈ రెవెన్యూ పరిధిలోని మూడు రోజుల నుంచి సుమారు 200 ఎకరాల వరకు తంపర భూములు మునిగిపోయి ఉన్నాయి. ఆదివారం రాత్రి కురిసిన భారీవర్షానికి ఇళ్లలోకి నీరు చేరడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు.

నీట మునిగిన వంతెన



వంతెన వద్ద అడ్డంగా ఉన్న వ్యర్థాలను తొలగిస్తున్న యువకులు

వీరఘట్టం: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వట్టిగెడ్డకు వరద నీరు పోటెత్తింది. దీంతో సోమవారం దశుమంతపురం గ్రామ సమీపంలో ఉన్న వంతెన నీట మునిగింది. వంతెన పై నుంచి నీటి ప్రవాహం ఉద్ధృతంగా ఉండడంతో దశుమంతుపురం గ్రామానికి ఇతర గ్రామాల నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. వరదలో కొట్టుకు వచ్చిన వ్యర్థాలు వంతెన ప్రథమ భాగంలో అడ్డంగా ఉండిపోవడంతో గ్రామ యువత కదిలి ఆ చెత్తను తొలగించారు. అయితే సోమవారం సాయంత్రానికి ప్రవాహం అధికమైంది.

అమ్మో వరద



మూడురోజులగా నీటి ముంపులో ఉన్న గారమ్మకాలనీ

పాలకొండ రూరల్: మూడు రోజులుగా పాలకొండ నియోజకవర్గ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు నదులు, చెరువులు, వాగులు, గెడ్డలు, కాలువలు పొంగి పొర్లడంతో వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. పాలకొండ మండలంలో వర్ష ఉద్ధృతికి ఓని గెడ్డ, పొతుల గెడ్డ పోటెత్తాయి. దీంతో మండలంలో రాజుపేట, భాసూరు, అన్నవరం, అంపిలి, గోపాలపురం, చిన్న, పెద్ద మంగళాపురం, యరకారాయపురం గ్రామాల్లో దాదాపు ఆరు వందల ఎకరాల వరిపంట ముంపునకు గురికాగా, నాగావళి ఎండ కాలువకు మరోవైపు ఉన్న బుక్కూరు, తంపటాపల్లి, తుమరాడ తంపర భూములు పూర్తిగా జలమయమయ్యాయి. వరద నీటి కారణంగా నగర శివారుల్లో ఉన్న కాలనీలు, మండలంలో లోతట్టు గ్రామాలు నీటి ముంపునకు గురవుతున్నాయి. సోమవారం నాటికి మండలంలోని అవలంగి, అంపిలి, అన్నవరం, గోపాలపురం తదితర గ్రామాల్లోకి నీరు చేరింది. అలాగే పంచాయతీలోని గారమ్మ కాలనీ జల దిగ్బంధంలో ఉంది. అక్కడ రహదారులు, డ్రైనేజీలు లేకపోవటంతో నీరు నిలిచిపోయింది. రెవెన్యూ అధికారులు తమ సిబ్బందితో కలసి ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. ఆర్డీవో రెడ్డి గున్నయ్య, తహసీల్దార్ జీ.మంగు, ఆర్ఐలు రమేష్ బాబు, తిరుపతిరావులతో కూడిన బృందాలు మండలంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి.


వాన బీభత్సం




కొత్తూరు మండలం నీలకంఠాపురం వద్ద ఊర చెరువుకు పడిన గండి

కొత్తూరు: రెండు రోజుల నుంచి కొత్తూరులో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు పొంగి పొర్లుతున్నాయి. దీంతో చెరువులు నిండి వరద నీరు పొలాల్లోకి చేరుతోంది. మండలంలోని నీలకంఠాపురం ఊర చెరువు గట్టు వర్షానికి కోతకు గురై గండి పడింది. నీలకంఠాపురం నుంచి దాశరథిపురం, కాశీపురంతో పాటు పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. మండలంలోని ఎన్ఎన్ కాలనీ ఆంజనేయ విగ్రహం సమీపంలో వీధిలోకి వర్షం నీటితో పాటు హడ్డుబంగి గెడ్డ నీరు చేరడంతో ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో అక్కడి వారికి రాత్రంతా నిద్రలేకుండా పోయింది. కర్లెమ్మ, కలిగాం, వీఎన్పురంతో పాటు పలు గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. ఊర చెరువుకు పడిన గండిని తక్షణమే పూడ్చాలని గ్రామానికి చెందిన గొంటి రమేష్, బూర్లె శ్రీనివాసరావుతో పాటు పలువురు రైతులు కోరారు. పూర్తి స్థాయిలో గండిపడితే వందలాది ఎకరాలు పంట పొలాలు నాశనం అవుతాయన్నారు.

పంట పొలాలు మళ్లీ ముంపు బారిన పడుతున్నాయి. ఒడిశాలోని క్యాచ్మెంట్ ఏరియా, జిల్లావ్యాప్తంగా మూడురోజులుగా వానలు కురుస్తుండడంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. సారవకోట, కాశీబుగ్గ, వీరఘట్టంలో దశమంతుపురం వంటి చోట్ల ప్రజల రాకపోకలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో మురుగునీరు వర్షపు నీటితో కలిసి ఇళ్లలోకి వస్తుండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.



పాతపట్నం: చాకిపల్లి వద్ద రహదారిపై వరద నీరు



పాలకొండ: బీసీ బాలుర వసతి గృహాన్ని చుట్టుముట్టిన వర్షపు నీరు

ఆందోళనలో రైతులు

టెక్కలి రూరల్: మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల కారణంగా మండలంలోని లింగాలవలస గ్రామంలోని కొండల దిగువ ఉన్న సుమారు 25 ఎకరాల వరకు పంట నీటిలో మునిగిపోయింది. లింగాలవలసకు సమీపంలోని కొండపై కురిసిన వర్షాల కారణంగా నీరు పల్లపు ప్రాంతాలైన పొలాలు వెంబడి ప్రవహించడంతో పంట నీట మునిగింది. మండాపొలం కాలనీ, అయ్యప్పనగర్, ఎన్టీఆర్ కాలనీ తదితర ప్రాంతాలు నీట మునిగిపోయి చెరువులను తలపిస్తున్నాయి.



ఉద్ధృతంగా పారుతున్న గంగాధరపేట సమీపంలోని వాగు

పొంగిపొర్లుతున్న బెండి గెడ్డ



పొలాలను పరిశీలిస్తున్న తహసీల్దార్, వ్యవసాయాధికారులు

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు మండలంలో వానలు ముంచెత్తాయి. మరో పక్క ఒడిశాలో కురుస్తున్న భారీ వర్షాలకు బెండి గెడ్డకు వరద పోటు ఎక్కువ కావడంతో గెడ్డ పొంగిపొర్లుతోంది. దీంతో సమీపంలోని దాదాపు 974 ఎకరాల వరి పొలాలు వరద నీటిలో మునిగిపోయి కుళ్లిపోతున్నాయి. సోమవారం వజ్రపుకొత్తూరు తహసీల్దార్ సనపల రమణయ్య ముంపు ప్రాంతాలను పరిశీలించారు. వజ్రపుకొత్తూరు, పెద్దబడాం, సీతాపురం, బెండి, నగరంపల్లి, పూండిగళ్లీ, పెద్దబొడ్డపాడు ప్రాంతాల్లో పర్యటించి అక్కడ రైతులతో మాట్లాడారు. నువ్వలరేవు వద్ద వంతెన నిర్మాణం కారణంగా ఉప్పుటేరుకు అడ్డంగా గ్రావెల్తో అడ్డుకట్ట వేయడంతో వరద నీరు సముద్రంలోకి పోకుండా పొలాలపై పారుతోంది. దీని వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని సీతాపురం గ్రామానికి చెందిన రైతులు టి.ఢిల్లీరావు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.


మోదుగువలస కాలనీలోకి వరద నీరు



ఎల్.ఎన్.పేట: మోదుగువలస కాలనీలో పల్లం ప్రాంతంలో ఉన్న ఇళ్లలోకి నీరు వచ్చిందని చూపుతున్న బాధితులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని మోదుగువలస కాలనీలోకి సోమవారం ఉదయానికే వరద నీరు వచ్చి చేరింది. ఎగువన ఉన్న కొండ ప్రాంతంలో కురిసిన వర్షం నీరు చింతల చెరువులోకి వచ్చి చేరుతుందని చెరువుకు నిర్మించిన చప్టా ద్వారా పంట పొలాల నుంచి మోదుగువలస కాలనీలోకి వస్తుందని గ్రామస్తులు చెప్పారు. కాలనీలో పల్లం ప్రాంతంలో ఉన్న ఇళ్లలోకి వరద నీరు వస్తోందని బాధితులు వాపోయారు. చింతల చెరువుకు దిగువల ఉన్న పంట పొలాల్లో వంశధార నిర్వాసితుల కోసం పునరావాస కాలనీ నిర్మించినప్పటి నుంచి ఇదే పరిస్థితి ఏర్పడిందని కాలనీ వాసులు వివరించారు. గత ఏడాది వినాయక చవితి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు కాలనీలోని వరద పరిస్థితి పరిశీలించి కాలనీకి ఎగువ ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించేందుకు అవసరమైన నిధులు ఇస్తానని హామీ ఇచ్చారని, ఏడాది అవుతున్నా నిధుల మాటే లేకుండా పోయిందని కాలనీ వాసులు గుర్తు చేస్తున్నారు.

తెలుగే వెలుగు



నేడు తెలుగు భాషా దినోత్సవం

ఆంగ్లేయుడైన సీపీ బ్రౌన్ తెలుగు భాష రుచిని ఆజన్మాంతం ఆస్వాదించారు. శ్రీకృష్ణదేవరాయలు వంటి చక్రవర్తి 'దేశభాషలందు తెలుగు లెస్స' అంటూ వేనోళ్ల కీర్తించారు. మన భాష ఒడిలోనే పద్యాలు పురుడు పోసుకున్నాయి. తలకట్టులు తలెత్తుకున్నాయి. జాతీయాలు, నుడికారాలు, సామెతలు, సంధులు, సమాసాలు వంటి ప్రక్రియలు జవసత్వాలు నింపుకుని మనవైన సాహితీ సంపదను పరిపుష్టం చేశాయి. కానీ నేడు అమ్మభాషను నోరారా పలికే అదృష్టానికి చాలా మంది దూరమవుతున్నారు. ఆంగ్లంపై మక్కువతో ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్గా కీర్తి పొందిన తెలుగును తక్కువ చేస్తున్నారు. నేడు అమ్మ భాషకు పుట్టిన రోజు. ఈ రోజు నుంచైనా ప్రతి ఇంటిలో కనీసం వేమన పద్యమైనా వినిపించాలని ఆశిద్దాం. సుభాషితాలు మన విద్యార్థులకు కంఠతా రావాలని కోరుకుందాం. ఒకప్పటిలా తెలుగు అవధానాలు రసరమ్యంగా సాగాలని.. తెలుగు వెలుగులో మన చరిత్ర నిక్షిప్తం కావాలని ప్రార్థిద్దాం.

- ఇచ్ఛాపురం రూరల్, రాజాం

అ-అమ్మ, ఆ-ఆవుతో చదువులు మొదలు పెట్టిన వారు ఇప్పుడు చాలా గొప్ప స్థానాల్లో ఉన్నారు. ఇది కాదనలేని సత్యం. కానీ నేటి తరం ఏ ఫర్ యాపిల్కే ఓటేస్తోంది. అమ్మ, అరక, ఇల్లు, ఈగలను నేర్పించడానికి తల్లిదండ్రులు కూడా తటపటాయిస్తున్నారు. ఈ వైఖరి తెలుగు భాషకు ముప్పుగా పరిణమిస్తోంది. విద్యార్థి మొదలుకుని ఉద్యోగి వరకు అంతా తెలుగులో చదవాలని, మాట్లాడాలనే నిబంధన పెడితే గానీ భాష జీవం పోసుకునే పరిస్థితులు నేడు లేవు.

ప్రభుత్వ శాఖల్లో..

- తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలి.
- ప్రతి విభాగంలోనూ, అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ తెలుగు భాషను పటిష్టంగా అమలు చేయాలి.
- ముఖ్యంగా పాఠశాలల్లో ఇంగ్లీష్తోపాటు తెలుగు బోధనకు ప్రాధాన్యమివ్వాలి.
- తెలుగుభాష రక్షణ, అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖకు పెద్ద ఎత్తులో నిధులు కేటాయించాలి.
- అన్ని స్థాయిల్లోనూ తెలుగును నిర్బంధంగా అమలు చేయాలి.
- రాష్ట్ర సచివాలయం నుంచి గ్రామ సచివాలయం వరకు ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలి.
- పోటీ పరీక్షల్లో తెలుగు మాధ్యమం అభ్యర్థులకు ఐదు శాతం అదనపు మార్కులు ఇవ్వాలి. ప్రశ్నపత్రాలు తెలుగులోనే ఉండాలి.
- తెలుగుకు ప్రాచీన అర్హత, అడ్డంకులు తొలగే నేపథ్యంలో భాషాభివృద్ధికి కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు రావాలి.
- ప్రాచీన తెలుగు అధ్యయన సంస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.
- అధికార భాషా సంఘానికి అధికారాలు, విధులు, నిధులు ఇచ్చి స్వయంప్రతిపత్తి కల్పిస్తూ పునరుద్ధరించాలి.
- పాలన కూడా మాతృభాషలోనే సాగాలి.

ప్రాచీన హోదాకు వైఎస్ఆర్ కృషి చేశారు...



తెలుగుకు ప్రాచీన హోదా కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి ఎంతో కృషి చేశారు. తెలుగు భాష కమ్మదనం మరే భాషకు రాదు. పిల్లలు ఆంగ్ల మీడియం చదువుతున్నా మాతృభాషను మరిచిపోకుండా తల్లిదండ్రులు, ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు కృషిచేయాలి.

– కంబాల జోగులు, రాజాం ఎమ్మెల్యే.

జీవనది లాంటిది



తెలుగు భాష జీవనది లాంటిది. నదిలో ఉపనదులు చేరినట్లు తెలుగుభాషలో ఎన్నో అన్యభాషాపదాలు చేరినప్పటికీ తన వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా ప్రజలు భావవ్యక్తీకరణకు ఉపయోగపడుతుంది. దేశభాషలందు తెలుగు లెస్స అని నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది.

– గార రంగనాథం, జిల్లా అధికార భాషా సంఘం సభ్యులు, రాజాం.

రిజర్వేషన్లు కల్పించాలి



అమ్మ నుంచి నేర్చుకున్న కమ్మనైన భాషలోనే పిల్లలకు విద్యాభ్యాసాన్ని ప్రారంభించాలి. పరాయి భాషలో చదువుకునే కిరాయి సంస్కృతికి స్వస్తి చెప్పాలి. ఒకటో తరగతి నుంచి పీజీ వరకు తెలుగులోనే చదువుకునే అవకాశం కలిగించాలి. తెలుగు మాధ్యమ విద్యార్థులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలి.

– పీబీకే శర్మ, తెలుగు భాషోపాధ్యాయుడు

భాష సొగసు తెలియాలి



తెలుగు భాషలోని వ్యావహారిక శైలి చాలా మధురంగా ఉంటుంది. దీని సొగసును చెప్పడానికి ఆధునిక కథలను పాఠాల్లో ప్రవేశపెట్టాలి. పిల్లల్లో తెలుగు వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంచాలి.

– ఎంఎల్ కామేశ్వరమ్మ, విశ్రాంతి తెలుగు భాషోపాధ్యాయురాలు



'అ' రూపం అపురూపం

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన సైకత శిల్పి తరణీ ప్రసాద్ మిశ్రా సైకత శిల్పం రూపొందించారు. తెలుగు-వెలుగు పేరిట రూపొందించిన సైకత శిల్పం స్థానికులను ఆకట్టుకుంటోంది. - ఎల్ఎన్ పేట



అందమైన ఆకృతి

మండలంలోని జేబీటీ పాఠశాల విద్యార్థులు మంగళవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా సోమవారం తెలుగు భాష ఆకారంలో ఇలా కూర్చుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. -సారవకోట